



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    శనివారం 15-07-2023    సంపుటి : 04    సంచిక : 275    పేజీలు : 8    వెల : రూ 3-00

# విజయవంతంగా చంద్రయాన్–3 ప్రయోగం



### జాబిల్లి వైపు దూసుకెళ్లిన రాకెట్ ప్రయోగం విజయవంతంపై రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు

శ్రీహరికోట,జూలై14: ఇస్రో మరో రికార్డు సృష్టించింది. చంద్రుడి దిశగా చంద్రయాన్-3 పయనమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ సెంటర్ నుంచి ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. చంద్రయాన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను ఆ రాకెట్ మోసుకువెళ్లింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అన్ని దశల్లోనూ ఆ రాకెట్ బూస్టర్లు సక్రమంగా మండాయి. ల్యాండర్, రోవర్‌తో చంద్రయాన్-3 వెళ్తోంది. ఆగస్టు 23వ తేదీన చంద్రుడిపై ఆ ల్యాండర్ దిగే అవకాశాలు ఉన్నాయి. చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు పేలోడ్‌లో ప్రత్యేక పరికరాన్ని పంపుతున్నారు. నిప్పులు చెరుగుతూ రాకెట్ గగనతలంలోకి పయనమైంది. కక్ష్యలోకి ప్రవేశించిన స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి దిశగా వెళ్తున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో శ్రీహరికోటలో ఇస్రో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చంద్రయాన్-3 భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టడంతో ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. చంద్రయాన్- 3లో ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ ఉన్నాయి. దీని బరువు దాదాపు 3,900 కిలోగ్రాములు. స్పేస్‌క్రాఫ్ట్ కోసం భూమి నుండి చంద్రునికి ప్రయాణం దాదాపు ఒక నెల పడుతుందని అంచనా వేస్తున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవిష్కరించడమే బాహుబలి రాకెట్ లక్ష్యంగా దూసుకుపోతుంది. చంద్ర యాన్-3 సుమారు 3,84,000 కి.మీ ప్రయాణిం చనుంది. ఆగస్ట్ 23 లేదా 24న చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. చంద్రయాన్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు చేయనుంది. ఇస్రో సత్తాకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-3 మిషన్ కోసం పనిచేస్తున్న శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ అభినందనలు తెలిపారు. చంద్రయాన్ ప్రయోగంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ తదితరులు అభినందనలు తెలిపారు. భారత శాస్త్రవేత్తలను అభినందించారు.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర గవర్నర్ కు ఘన స్వాగతం





ప్రభాతదర్శిని:-రేణిగుంట:- ప్రతినిధి:తిరుపతి, జూలై14:తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కృత యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కృత సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు నేటి శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి ఘన స్వాగతం లభించింది.జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత, కేంద్ర సాంస్కృతిక శాఖ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు గవర్నర్ గారికి ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా లైజన్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబు సిఎం కావడం కల్ల



### మరోమారు టిడిపి అధికారంలోకి రావడం కూడా కల్లే మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు

శ్రీకాకుళం,జూలై14: చంద్రబాబు మళ్లీ సిఎం కావడమన్నది అసాధ్యమని, అది కల్ల అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, అచ్చెన్నాయుడులపై మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. మరోమారు టిడిపి అధికారంలోకి రావడం అసాధ్యమని అన్నారు. వారు కలలు కంటున్నారని, అవి కల్లలు కాక తప్పవన్నారు. అచ్చెన్నాయుడు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నాడు. టీడీపీ ప్రభుత్వం అధికారుల్లో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పండి. చంద్రబాబు ఏం చేసారో చెప్పాలి. నాప్రోగ్రాం ఇది, నాపేటెంట్ అని చెప్పగలరా? అని బొత్స ప్రశ్నించారు. లేనిపోని మాటలు, అబద్దాలు చెప్పుకుంటున్నారు. ప్రజలు అమాయకులు కాదు. అధికారంలో ఉన్నప్పుడు దోపిడీ చేసి దోచుకుతిన్నారు. ఏ డబ్బులు ఎక్కడా డైవర్ట్ చేయలేదు. ప్రజల కోసం, వారి జీవనప్రమాణాలు పెంచేందుకు నిధులు ఒక పథకం నుంచి మరో పథకానికి డైవర్ట్ చేస్తాం. చంద్రబాబు అటు ఇటు తిప్పినా సీఎం కాలేడు. 160 రోజుల్లోనే కాదు.. 664 రోజులైనా కూడా సీఎం కాడు. చంద్రబాబు మళ్లీ సీఎం అవుతాడన్నది కల.. మర్చిపొండి.' అని మంత్రి బొత్స అన్నారు.

# దేశంలో 10లక్షల ఉద్యోగ ఖాళీలు

### ఉద్యోగాల భర్తీలో మోడీ యువతకు మోసం పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

కడప,జూలై14 : నిరుద్యోగ యువతకు ద్రోహం చేయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాలు దొందు దొందేనని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయాని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా మోఢీ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం కూడ భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వం పారిశ్రామిక వ్యతిరేక చర్యల వల్ల ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు రావడం లేదని తెలిపారు. నిధులు లేని కారణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఖాళీగా ఉన్న 10 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను కూడ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయాలని కోరారు. ప్రయివేటు రంగంలో ఉపాధి ఉద్యోగాలు పెంచాలని కోరారు. స్వయం ఉపాధి పథకాలు కూడ ఎక్కువగా పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీకాలం గరిష్ట పరిమితి 62 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు.

# ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో ఆడబిడ్డలకు అవకాశాలు



### సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టిడిపి మాత్రమే ఆడబిడ్డలకు అండగా నిలిచిన ఘనత కూడా తమదే సైకో పాలనలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయింది మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు



అమరావతి,జూలై 14): ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వల్ల ఆడవారికి అవకాశాలు పెరిగాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలో మొదటిసారి దీపం పథకం కింద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత తమదని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని తెలిపారు.నాలుగేళ్లుగా ఉన్మాది పాలన సాగుతోందని విమర్శించారు. ఆడబిడ్డలు ఎవరికి రక్షణ లేదన్నారు. ఏ సైకో వస్తాడో ఏం చేస్తాడో తెలియని పరిస్థితి అని అన్నారు. టీడీపీ ఉంటే ఆడబిడ్డల పట్ల కన్నెత్తి చూడలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇంట్లో పడుకున్నా కంటి నిండా నిద్రపోలేని పరిస్థితి ఉందన్నారు. ఎప్పుడు ఎవరు వచ్చి యాసిడ్ పోస్తారో తెలియదని.. రేపల్లెలో దారుణం జరిగితే దద్దమ్మ సీఎం ఎందుకు వెళ్ళలేదని ఆయన ప్రశ్నించారు. సీఎం కుటుంబ సభ్యులకు ఏదైనా జరిగితే స్పందించారా అని నిలదీశారు. నాయకుడు సక్రమంగా ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందన్నారు. నాలుగేళ్లలో 52 వేల 587 దాడులు, అఘాయిత్యాలు జరిగాయని తెలిపారు. 22 వేల 278 మంది మహిళలు కనిపించకుండా పోయారన్నారు. 3372 మందిపై అత్యాచారాలు జరిగాయన్నారు. 41 మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయని తెలిపారు. ఆడబిడ్డల సంబంధాల గురించి వాలంటీర్లకు ఏం సంబంధమని ప్రశ్నించారు. చెప్పుతో కొట్టేవాడు లేక ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్నారున్నారు. కరెంట్ బిల్లులా?ఇంటి బాడుగా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం కరెంట్ బిల్లులు పెంచేశారన్నారు. ఇసుక పక్క రాష్ట్రాలకు తరలిపోతుందన్నారు. ఎమ్మెల్యేలు గడప గడపకూ వచ్చే పరిస్థితి లేదని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళా నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు గుర్తింపు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

# అమరావతి లే ఐట్లలో గృహనిర్మాణం

### కాంట్రాక్టర్లతో చర్చించిన అధికారులు



విజయవాడ,జూలై 14:సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంత లేఅవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలని హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ యం.శివప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎన్ డిల్లీరావు అన్నారు.సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు కేటాయించిన లేఅవుట్లలో గృహా నిర్మాణాలను చేపట్టేందుకు ముందుకు వచ్చిన ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లతో శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ యం. శివప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ స్వప్నల్ దినకర్ పుడ్కర్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలో 737 ఏకరాల విస్తీర్ణంలో 14 లేఅవుట్లలో జిల్లాకు చెందిన 23,658 మంది లబ్దిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదగా పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిలో విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 7,800, పశ్చిమ నియోజకవర్గంలోని 7,354, సెంట్రల్ నియోజకవర్గంలోని 8,504 లబ్దిదారులు ఉన్నారన్నారు. వీరికి అనంతవరం, కురగల్లు, మందడం, నిడమర్రు, పిచ్చికపాలెం వద్ద లబ్దిదారులకు లేఅవుట్లను కేటాయించడం జరిగిందని ఆయా లేఅవుట్లలోని జగనన్న కాలనీలలో గృహా నిర్మాణాలను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్దంగా ఉండాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్, స్టీల్, వంటి మెటీరియల్‌ను కాంట్రాక్టర్లకు అందిస్తామన్నారు. నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన విద్యుత్‌కనెక్షన్, నీటి బోర్‌వెల్ కాంట్రాక్టర్లకు కల్పించడానికి ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. కాంట్రాక్టర్లు యంత్ర సామాగ్రి, సీఆర్‌డీఏ ప్రాంతంలో పేద ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం చారిత్రాత్మకమైన సంఘటనగా నిలిచిపోతుందన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేసే మహోన్నత కార్యక్రమంలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యులు కావడం అదృష్టంగా భావించాలన్నారు. లక్షలాధి రూపాయల విలువగల భూములలోని లేఅవుట్లలో గృహా నిర్మాణాలు చిరకాలం నిలిచి నాణ్యతతో చేపట్టి బావి తరాల కాంట్రాక్టర్లకు మార్గద ర్శకులు కావాలని కలెక్టర్ డిల్లీరావు కాంట్రాక్టర్లను కోరారు.

# సంపాదకీయం

శనివారం 15-07-2023

## విపత్తుల నుంచి గుణపాఠం నేర్వాలి!

మానవ తప్పిదాలపై ప్రకృతి ప్రకోపం చూపిస్తూ హెచ్చరికలు చేస్తున్నా..ప్రజలుగా మనం,పాలకులు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాది వరదలకు, ఢిల్లీ మునిగిపోవడానికి మనం చేసుకున్న తప్పులే కారణమని గుర్తించాలి. ఈ పూటగడిస్తూ చాలు అన్న ధోరణిలో ప్రజలు..ఈ ఐదేళ్లు అధికారంలో ఉంటే..మరో ఐదేళ్లు చూసుకుందా మన్న ధోరణిలో పాలకపక్షాలు ఉంటున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రకృతి ఆగ్రహానికి గురవుతున్నాం. అయినా కళ్లు తెరవడం లేదు. ఆత్మపరిశీలన చేసుకోవడం లేదు. తప్పిదాలను సరిదిద్దుకోవడం లేదు. హిమాచల్ ప్రదేశ్ పర్వత సానువులను ఇష్టం వచ్చినట్లుగా తొలి చేస్తున్నాం. కట్టడాలు కడుతూ పోతున్నాం. దీంతో కొండలు, వృక్షాలను కొట్టేయడంతో వర్ష పడ్డప్పుడు నేరుగా నీరు పడి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో వరదప్రవాహంలో అన్నీ కొట్టుకు పోవడం చూశాం. వరద తగ్గాక తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం, మళ్లీ మరచిపోవడం జరుగుతోంది. ప్రకృతి విధ్వంసం మూలం గానే వర్షాలు, వరదలతో ఉత్తరాది విలవిలలాడుతోంది. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, పంజాబ్, జమ్ము కాశ్మీర్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఒక మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. వర్షాలు, వరదల్లో మొత్తం 34 మంది చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 17 మంది దాకా మృతి చెందారు. వరదల్లో కొట్టుకునిపోయినవారు కొందరైతే, కొండచరియలు విరిగి పడి ఇళ్లు కూలిన ఘటనల్లో మరి కొందరు మరణించారు. పలుచోట్ల రోడ్లు కొట్టుకు పోయాయి. వంతెనలు దెబ్బతిని పోయాయి. కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు వంటి వాహనాలు వరద నీటిలో కాగిత పడవల్లా కొట్టుకు పోయాయి. ఇళ్లలోకి వరద నీరు చొచ్చుకురావడంతో వేలాది కుటుంబాలు నిరాశ్రయుల య్యారు. జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు కొట్టుకునిపోవడం లేదానీట మునగడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీని తీవ్రత హిమాచల్ ప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కులు, మనాలీలో వరద ఉద్ధృతికి దుకాణాలు, కార్లు కొట్టుకుపోయాయి. రాష్ట్రంలో 17 మంది మరణించారనిముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖ ప్రకటించారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాలు కూడా వరద ధాటికి విలవిల్లాడాయి. ఉత్తరాంఖడ్‌లో అన్ని నదులూ ప్రమాదకర స్థాయినిదాటి ప్రవహిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో యమున సహా పలు నదులు పొంగి పొర్లుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీ వరద నీటిలో మునిగింది. ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం 203.33 మీటర్లకు చేరుకుంది. యమునా నది మహోగ్రరూపం దాల్చడంతో రాజధాని ఢిల్లీ అతలాకుతలమవుతోంది. ఎగువ రాష్ట్రాల్లో రెండు మూడ్రోజుల పాటు కుండపోత వానలతో ఢిల్లీలో యమున 45 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టి ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. వరద ముంపుతో ఢిల్లీ ప్రభుత్వం అత్యవసర సేవలు మినహా మిగతా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలకు ఆదివారం వరకు సెలవులు ప్రకటించింది. భారీ రవాణా వాహనాలను నగరంలోకి రాకుండా నిషేధం విధించింది. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్ అప్రోచ్ రోడ్డుపై ముంపునకు గురైంది. దాంతో ఆ స్టేషన్‌ను మూసివేశారు. ముందు జాగ్రత్తగా యమునపై ఉన్న 4 బ్రిడ్జిలపై మెట్రో రైళ్ల వేగాన్ని 30 కి.మీ.కు తగ్గించారు. సివిల్ లైన్స్, సెక్రటేరియట్ సహా పలు కీలక ప్రాంతాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. మూడు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.హిమాచల్‌ప్రదేశ్‌లోని చందర్‌తాల్ సరస్సు ప్రాంతంలో ఐదు రోజులుగా చిక్కుకుపోయిన 256 మంది పర్యాటకులను సహాయ బృందాలు గురువారం బయటకు తీసుకొచ్చాయి. ఆ ప్రాంతానికి వెళ్లే మార్గంలో మంచు పేరుకుపోవడంతో బయటకు రాలేకపోయారు. రాష్ట్రంలో 60 వేల మంది పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని అధికారులు చెబుతున్నారు. కసోల్, ఖీర్‌గంగాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండిపోయిన సుమారు 10వేల మంది పర్యాటకులను తరలిద్దామంటే తమ కార్లను వదిలేసి రావడానికి వారు ఒప్పుకోవడం లేదు. అయితే నివేదికల ప్రకారం 100 మందికి పైగా మరణించారని, పశువులు, ఆస్థులు, వాహనాలు నీటిలో కొట్టుకుని పోయాయని, లక్షల ఎకరాల్లో పంటలు మునిగి పోయా యని తెలుస్తోంది. ఎడతెరిపి లేని, కుండపోత వర్షాలు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరగిపడ్డం వంటి వాటికి కారణమ య్యాయని, రోడ్లు, వంతెలను ధ్వంసమయ్యాయని చెప్పింది. అనేక గ్రామాలు నీట మునగడంతో సాధారణ జీవితం స్తంభించింది. ఆప్తులను కోల్పోయిన వారి దుఃఖాన్ని పంచుకోవడంతో పాటు, పంటలు, ఆస్తులు కొల్పోయి నిరాశ్రయులైన వారందరికీ సంఘీభావాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ప్రజలుగా అందరిపైనా ఉంది. వరదల్లో చిక్కుకున్న వారికి పరిశ్రుభమైన తాగునీరు, ఆహారం, ప్రాధాన్యత ప్రాతిపదికన వైద్య సహాయం వంటి ఉపశమన చర్యలు అందచేయాల్సిఉంది. యుద్ధ ప్రాతిపదికన తక్షణ సహాయక చర్యలు, బాధితులకు తగిన నష్ట పరిహారాన్ని అందించాలి. ఈ క్రమంలో ఈ ఉపద్రవానికి కారణాలపై విశ్లేషించాలి. ప్రకృతి విపత్తులకు విలవిల్లాడుతున్న సమయంఓలనే కారణాలను వెదికి పట్టు కోవాలి. నదీ పరివాహక ప్రాంతాలను ఆక్రమించి అడ్డదిడ్డంగా ఇళ్లు నిర్మించడం వంటివి మన తప్పిదాలకు సజీవ సాక్ష్యాలు. అలాగే కొండలను కూల్చేశాం. ముంపుప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రజలు ఎప్పుడేం జరుగుతుందో నన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వరద అంచనాతో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాల్లోకీ వరద నీరు చేరుకుంది. ఈ వరద ముప్పుపై పాలకులు పాఠాలు నేర్వాలి. వరదలు ఉధృతంగగా వస్తే అన్న కోణంలో ఆలోచన చేయాలి. అందుకు తగిన కార్యాచరణను చేపట్టాలి.

## ఇస్రో బృందానికి అభినందనలు

### ప్రతిష్టాత్మక చంద్రయాన్ త్రీ మిషను చంద్రుని దక్షిణ ధృవం పైకి విజయవంతం



కర్నూలు, జులై 14విభారె న్యూస్ :పంపించిన ఇస్రో బృందానికి కర్నూలు జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు . శుక్రవారం సాయంత్రం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలుపుతూ గ్లోబల్ మ్యాప్ లో గర్వించదగిన స్థానాన్ని గెలుచుకొని అంతరిక్ష నైపుణ్యంతో ఎందుకు నడిపించే చంద్రయాన్ని యాత్ర సాఫీగా విజయవంతమై ల్యాండింగ్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ దేశాలకు దీటుగా ఇస్రో పరిశోధనలు చేస్తున్న క్రమంలో చంద్రయాన్ త్రీ ప్రయోగం ఒక అద్భుతమైన మేలు రాయి అని ఆయన కొనియాడారు . ఇస్రో సత్తాకు ఇది నిదర్శనమని, చంద్రుడు పైన సేఫ్గా చంద్రయాన్ కి ల్యాండ్ కావాలని ఇది భారత దేశ అంతరిక్ష రంగ పురోగతికి ఉపయోగపడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశం సగర్వంగా తలెత్తుకునేలా చేశారని ఆయన అభినందనలు తెలిపారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాల బంద్ విజయవంతం

### బోధనా రుసుము పెంచాలని కోరుతూ వినతి




ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ తాలూకాలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు శుక్రవారం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ పిలుపుమేరకు ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఫీజుల తగ్గింపు నిరసనగా తాసిల్దార్ కార్యాలయనీ వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం తహసిల్దార్ హరినాథరావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనంత డిగ్రీ కళాశాల అధినేత అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 22 కు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు నిర్ణయించిన తక్కువ ఫీజులతో యాజమాన్యం మరియు సిబ్బంది బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారన్నారు. 2019-20 సంవత్సరంలో ప్రవేట్ డిగ్రీ కళాశాల ఫీజులు బీఎస్సీ, బీకాం కోర్సులకు 18,500 లకు ఉండేదని,బీఎ కోర్సు కు 15,900 ఉండేది అన్నారు. కానీ ప్రస్తుతం బీఎస్సీకి 15,000, బీకాం కు 12,000, బి ఎ కు 11,000 గా నిర్ణయించడం జరిగిందన్నారు. అతి తక్కువ ఫీజులతో కళాశాలను నిర్వహించడం దుర్లభమన్నారు. దీంతో ప్రతి ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఉపాధి కోల్పోతున్నారన్నారు. కావున మా విన్నపాన్ని మన్నించి ప్రభుత్వం ఫీజులు పెంచాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భూమా శ్రీనివాసరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, నరసాపురం రవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, బోధన, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గంగుల నాని జన్మదిన వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకాలోని ఆరు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు అధిక సంఖ్యలో త్వరలో వచ్చారు. ఎమ్మెల్యే నాని కార్యాలయంలో కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల నాని ఇంటి నుండి నాని యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ నజీర్, వైకాపా నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి చీర సారె సమర్పణ



అళ్లగడ్డ ప్రతినిధి జులై 14 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ పట్టణంలోని ఆశ్రమం వీధిలో కొలువుదీరిన గంగమ్మ తల్లికి శుక్రవారం అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి చీర సారెను సమర్పించారు.ముందుగా గంగమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి వస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు మాట్లాడుతూ ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా గంగమ్మ తల్లికి చీర సారే గాజులు సమర్పించామన్నారు. అలాగే పులిహోర, చక్ర పొంగలి, నువ్వుల పిండి ఉంటలు, గుగ్గిల్లను మహా నైవేద్యంగా సమర్పించామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు.

## శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం 3 కోట్లు పైనే.



శ్రీశైలం జూలై 14 విభారె న్యూస్.గత 28 రోజుల నుండి (16.06.2023) నుండి (14.07.2023) వరకు జరిగిన దేవస్థానం హుండీల లెక్కింపు శుక్రవారం జరిగినది. హుండీ లెక్కింపులో రూ. 3,75,21,688 /-,350 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారు,6 కేజీల 280 గ్రాముల వెండి,2321 యూఎస్ఏ డాలర్లు,100 ఆస్ట్రేలియా డాలర్లు,35 కెనడా డాలర్లు,28 మలేషియా రింగిట్స్,15 ఇంగ్లాండ్ పౌండ్స్,4 సింగపూర్ డాలర్లు, 40 యూరోస్,20 యూఏఈ దిర్హామ్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో లెక్కింపు చేపట్టడం జరిగినది. హిందీలో లెక్కింపు లో కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న పర్యవేక్షణలో జరిగిన హుండీల లెక్కింపులో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, శివ సేవకులు పాల్గొన్నారు.

## గాయత్రి మాత దేవాలయం సమితి వారు వాసవి మాతకు ఒడి బియ్యం సమర్పణ.



ఎమ్మిగనూరు టౌన్ జూలై 16 విభారె న్యూస్.శుక్రవారం గాయత్రి మాత దేవాలయం సమితి వాళ్లు ఆషాడ మాసం శుభ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి చీర, సారే,ఒడిబియ్యం తీసుకురావడం జరిగినది. వారిని సంప్రదాయపద్ధంగా ఆహ్వానించడం జరిగినది.అమ్మవారి దేవాలయం నందు లలిత సహస్రనామం,మహా మంగళహారతి పూజా కార్యక్రమంలో వాసవి పూజా సమితి, గాయత్రి పూజ సమితి మహిళలందరూ పాల్గొనడం జరిగినది. వారికి తాంబూలాలు, అల్పాహారం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘ కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపికైన అసిస్టెంట్ మెకానిక్ లకు కారుణ్య నియామక పత్రాలు అందజేత.



కర్నూలు జూలై 14 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం,పూర్వపు కర్నూలు జిల్లా లో కారుణ్య నియామకాల క్రింద ఎంపికైన 18 మంది అసిస్టెంట్ మెకానిక్ లకు, ఒక డ్రైవరు కు శుక్రవారం కర్నూలు ప్రాంతీయ అధికారి కార్యాలయంలో ప్రాంతీయ అధికారి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. వీరిలో 9 మంది అసిస్టెంట్ మెకానిక్ లను కర్నూలు జిల్లాకు, మిగిలిన 9 మంది అసిస్టెంట్ మెకానిక్ లను, డ్రైవరును నంద్యాల జిల్లా డిపోలకు కేటాయించడం జరిగింది.

## తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా జస్టిస నవీన్ రావు

హైదరాబాద్,జూలై14: హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపై వెళ్లిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ నవీన్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఒక్కరోజే సీజేగా కొనసాగనున్నట్లు కేంద్ర న్యాయశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకూ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భూయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులవడంతో ఆ బాధ్యతలను తాత్కాలికంగా అత్యంత సీనియర్ జడ్జి అయిన జస్టిస్ నవీన్‌కు అప్పగిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే జస్టిస్ నవీన్‌రావు శుక్రవారం పదవీ విరమణ చేయనుండటంతో ఆయన ఈ ఒక్కరోజే ఆ పదవిలో కొనసాగుతారు.

# స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్



-నేడు ఆ ఫ్రీడమ్ ఫైటర్ జయంతి

స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్, వారు పేరుపొందిన స్వాతంత్ర్య సమరయోధురాలే కాకుండా ఒక సామాజిక కార్యకర్త కూడ. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జూలై 15, 1909 న కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్‌లో), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది.న్యాయశాస్త్రం చదివి మద్రాసులో హైకోర్టు వద్ద ప్రాక్టీసు ప్రారంభించింది దుర్గాభాయి దేశముఖ్ రాజకీయ నాయకురాలు కూడా ఆమె భారతదేశం యొక్క రాజ్యాంగ సభ మరియు భారతదేశం యొక్క ప్రణాళికా సంఘం సభ్యురాలు. దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు ఏ మాత్రం ఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందజేసింది. ఈమె స్థాపించిన రెండు ఆసుపత్రులు, మూడు పాఠశాలలు, రెండు కాలేజీలు నేటికీ స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. స్త్రీల అభ్యున్నతి కోసం ఈమె ఆధ్వర్యంలో 1937లో చెన్నైలో ఆంధ్ర మహిళా సభ స్థాపించబడింది. ఈమె 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి, సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చింది. 1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు వాలంటీరుగా పనిచేస్తూ నెహ్రూ వద్ద టిక్కెట్ లేని కారణము చేత ఆయనను అనుమతించక, తన కర్తవ్య నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలను పొందింది. ఆ పై మహాత్ముని ఆంధ్ర పర్యటనలలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించింది. ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని అరెస్టు కాబడింది. భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 1950 వరకు సభ్యురాలిగా పనిచేసిన పిమ్మట, 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసారు. ఆ సందర్భములో సి.డి.దేశ్‌ముఖ్తో కలిగిన పరిచయం పరిణయానికి దారి తీసింది. వీరి వివాహము 1953 జనవరి 22న జరిగింది. ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు (సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్) వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసారు. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పనిచేసారు. వీరి స్వీయచరిత్ర భాషించిన శిలలు అన్న పేరుతో వెలువడింది. 1958లో హైదరాబాదులో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహిళా వసతిగృహ ఏర్పాటుకై పాటుపడటమేగాక రాష్ట్రమంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు మరియు వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. . ఆంధ్ర విశ్వవిద్యాలయంనుండి గౌరవ డాక్టరేట్1971 - నెహ్రూ లిటరసీ అవార్డు వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా వచ్చింది. ఈమెకు1975 సంవత్సరంలో భారతప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. అదే సంవత్సరం ఆవిడ భర్త సి.డి.దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందారు. ఈమె చిత్రంతో భారతప్రభుత్వం ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఈమె జా&జపకార్థం రాజమండ్రిలోని కోటిపల్లి బస్టాండు వద్ద గల స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ విగ్రహంను స్థాపించారు. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారు 1998లో ఈవిడ పేరున డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డును నెలకొల్పారు. ఈ వార్షిక అవార్డు మహిళాభ్యున్నతికి పాటుపడే స్వచ్ఛంద సంస్థకై ఉద్దేశించబడింది. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ వారు 2006లో ఈవిడ పేరున దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌ను నెలకొల్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1987లో నెలకొల్పబడిన సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ 2006లో డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌గా నామాంతరం చెందింది. చైతన్య సేవా ప్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి...1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు. మరణంలేని ఓ వ్యవస్థగా ఆమె ఎప్పుడూ మనమధ్యనే చిరస్థాయిగా జీవించి ఉన్నారు.

# జీతాలు చెల్లించండని కి సిఎం కేసీఆర్ కు వినతి

పెద్దపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటివెలుగు పథకంలో పనిచేసిన ఉద్యోగులు తమ జీతాలు చెల్లించాలని సీఎం కేసీఆర్ ను వేడుకుంటున్నారు. కంటి వెలుగు పథకంలో పనిచేసిన ఉద్యోగులకు రెండు నెలల (ఏప్రిల్,మే) జీతాలు బిల్లులు చెల్లించకపోవడంతో కంటి వెలుగు ఉద్యోగులు, వాహన యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ జీతాల కోసం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులకు పలుసార్లు విన్నవించినా కనీసం స్పందించటం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కంటి వెలుగు పథకం కింద 34 బృందాలు పనిచేశాయి. ఒక్కో బృందంలో ఒక నేత్రవైద్య సహాయకులు, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పనిచేశారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు కంటి పరీక్షలు చేసేందుకు ఒక్కో వైద్య బృందానికి ఒక అద్దె వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది.కంటి వెలుగు పథకాన్ని జిల్లాలో జనవరి 19వ తేది నుంచి జూన్ 02వ తేది వరకు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించారు. నేత్రవైద్య సహాయకులను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను 2022 డిసెంబర్ నెల 20వ తేది నుంచి విధుల్లోకి తీసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో కంటి వెలుగు కింద 34 వైద్య బృందాలు పనిచేశాయని, ఒక్కో నేత్రవైద్య సహాయకులకు నెలకు రూ.30వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కు నెలకు రూ.20వేల జీతాలు చెల్లించాల్సి ఉంది. ఒక్కో వాహనానికి నెలకు రూ.33వేల చొప్పున అద్దె బిల్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఈ లెక్కల ప్రకారం రెండు నెలల జీతాలను చెల్లించాల్సి ఉందని, వాహనాలు అద్దెకు పెట్టిన యజమానులు రూ.33వేల అద్దె రుసుములోనే డ్రైవర్ జీతంతో పాటు నెలకు సరిపడా డీజిల్ పోయించారు. రెండు నెలల బిల్లులు మంజూరు కాకపోవటంతో వాహన యజమానులు డ్రైవర్లకు జీతాలు ఇవ్వకపోగా డీజిల్ కోసం పెట్టిన పెట్టుబడులు చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేత్రవైద్య సహాయకులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లలకు కూడా రెండు నెలల జీతం చెల్లించలేదని, దీంతో కంటి వెలుగులో పని చేసిన సిబ్బంది జీతాలు రాక, వాహనాలకు అద్దెలు చెల్లింపు జరగక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కంటి వెలుగు పథకం ముగించి సుమారు నెలన్నర గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు, వాహన యజమానులు ఆందోళన చెందుతున్నారు. జీతాల కోసం వైద్యారోగ్య శాఖ అధికారులను సంప్రదించినప్పటికీ కనీసం పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సిబ్బందికి జీతాలు, వాహనాల అద్దె చెల్లింపులు చేపట్టాలని కంటి వెలుగు పథకం మొదటి, రెండో విడితలో పనిచేసిన నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్, బుద్ధర్తి సతీష్ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు వేల్పుగొండ రజిత, సునయన, వాహన యజమానులు దాసరి రాజు, చింతల శ్రీనివాస్ సిబ్బంది కోరుతున్నారు.

# కొసావో పార్లమెంట్‌లో ఎంపీల ఘర్షణ..!

బాధ్యతగల చట్టసభ సభ్యులే వీధి రౌడీల్లా బాహాబాహీకి తలపడ్డారు. అడ్డం వచ్చిన మహిళా సభ్యురాలినీ పక్కకు నెట్టేశారు. ఈ ఘటన కొసావో పార్లమెంట్‌లో చోటు చేసుకొంది.కొసావో పార్లమెంట్‌లో గురువారం ప్రధాని అల్బిన్ కుర్టి.. దేశంలోని సెర్బ్ జాతీయులతో ఘర్షణలను తగ్గించేందుకు తీసుకొంటున్న చర్యలను సభకు వివరిస్తున్నారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుడు మెర్గిమ్ లేచి కుర్టి వైపు దూసుకెళ్లి నీళ్లు చల్లారు. ఈ చర్యతో పార్లమెంట్ ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దాడికి దిగారు. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఓ లీకైన ఆడియోపై చర్చ సందర్భంగా ఈ గొడవ జరిగింది. దీంతో పార్లమెంట్‌ను రెండు గంటలపాటు వాయిదావేశారు.కొన్నాళ్లుగా జాతులపరమైన ఘర్షణలతో ఉత్తర కొసావాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిలో అంతర్జాతీయ శాంతి దళాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మరికొంత మంది సైనికుల్ని నాటో అక్కడికి తరలించింది. కొసావో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యల్ని తీసుకుంటామని చెప్పింది. స్థానిక ఎన్నికలతో కొసావోలో గొడవలు మొదలయ్యాయి.

# బాలున్ని గిరిజన ఆశ్రమ పాటశాలలో చేరిక

నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ జిల్లా లోని మంగునూరు గ్రామానికి చెందిన అల్వాల నాగేష్ గిరిజ దంపతులకు ఇద్దరు సంతానం కలరు వారిలో బాలుడు సాయికుమార్ ఇట్టివాల పాఠశాలకు మణివేశాడు .తల్లిగారి గ్రామం సైన్ పేట గ్రామంలో ఉండడం జరుగుతుంది. వారి కుమారుడు సాయికుమార్ ఇంటి దగ్గర ఉండడంతో అదే గ్రామానికి చెందిన పుట్టల వెంకటయ్య వారిని ఎలాగైనా పాఠశాలల్లో చేర్పించాలని అనుకున్నారు. బాలుడి విషయం ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ కు తెలపడంతో వారు స్పందించి శనివారంబల్మూర్ మండలం లోనీ బాణాల ఆశ్రమ గిరిజన బాలూర పాటశాల రాంలాల్ నాయక్ ఉపాధ్యాయులు సమక్షంలో ఐదవ తరగతిలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ డి ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరు కూడా పనుల్లో ఉండరాదని ప్రతి ఒక్కరు కూడా పాఠశాలలో చదువుకోవాలని, ప్రభుత్వ విద్యార్థులకు ఎన్నో వసతి గృహాలు పాఠశాలలు నెలకొల్పిందని వారు గుర్తు చేశారు, పాఠశాలలో చదవకుండా బడి బయట ఉండడంతో వారు వివిధ రకాలుగా వ్యసనాలకు మారుతారని , ప్రతి తల్లిదండ్రులు కూడా పిల్లలను డ్రాప్ చేయకుండా చదివించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంలాల్ నాయక్ గ్రామస్తులు పిట్టల వెంకటయ్య, విద్యార్థి తల్లి గిరిజ, తదితరులు ఉన్నారు.

# ట్రక్‌ను ఛేజ్ చేసిన ఎస్‌యూవీ : రూ. 5 లక్షల విలువైన ఎగ్స్‌ను చోరీ చేసిన దుండగులు

లక్నో : ఎస్‌యూవీలో వచ్చి కోడిగుడ్లను తీసుకువెళుతున్న ట్రక్‌ను అటకాయించిన దుండగులు ఎగ్స్‌ను చోరీ చేసిన ఘటన లక్నోలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి ఎగ్ వ్యాపారి సహా ఐదుగురిని గురువారం అరెస్ట్ చేశారు. జూన్ 19న హరియాణ నుంచి ఎగ్స్‌ను ట్రక్‌లో డ్రైవర్ మోతీలాలా ఆయన భాగస్వామి మున్నాలాల్ లక్నోకు తరలిస్తుండగా నగరంలోని ఇటౌంజ ప్రాంతం వద్ద ఎస్‌యూవీలో వచ్చిన దుండగులు అటకాయించారు.ట్రక్ డ్రైవర్‌తో పాటు అతడి పార్టనర్‌తో ఘర్షనకు దిగిన దుండగులు ఇద్దరినీ తీవ్రంగా కొట్టారు. ఆపై వారు ఎగ్స్‌తో నిండిన ట్రక్‌తో సహా ఘటనా స్థలం నుంచి పారిపోయారు. చోరీకి గురైన కోడిగుడ్ల విలువ రూ. 5 లక్షలు ఉంటుందని సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు జరిపిన పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు.నిందితులను ఎగ్ వ్యాపారి మహ్మద్ ఫరజ్, టెంపో డ్రైవర్ ముంతాజ్, మొబైల్ ఫోన్ మెకానిక్ అజ్మత్, కూరగాయల వ్యాపారులు సుఫియన్, ఇస్తియక్‌లుగా గుర్తించారు. నిందితుల నుంచి చోరీకి గురైన ఎగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ నార్త్‌జోన్ ఖాసిం అబ్ది తెలిపారు.



# సంక్షేమం అమలులో బిఆర్ఎస్ పార్టీకి సాటి ఏ పార్టి లేదు

పెద్దపల్లి నిరుపేద ప్రజలు రైతు సంక్షేమ అమలులో బిఆర్ఎస్ పార్టీకి సాటి ఏ పార్టీ లేదని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ కె గార్డెన్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన సుమారు 200 మంది గులాబీ గూటిలో చేరారు. బీఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెర్క కనకయ్య, రంగంపల్లి మాజీ వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అజ్మత్, మామిడిశెట్టి తిరుపతి, తొమ్మిదవ వార్డు ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ అభ్యర్తులతోపాటు ఎండి మహమ్మద్, మామిడిపల్లి కనకయ్య, పెరిక రవి ,ఎండి యాకూబ్, ఎండి తాజ్, పెందుర్తి వెంకన్న, బొమ్మగోని అరవింద్, ఎండి ముబారక్, ఎండి అంకుష్, ఎండి హైదర్ అలీ, గడ్డం శంకర్, పెరిక లింగయ్య లతోపాటు 200 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఇదే వేదికగా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ యూత్ నాయకులు పొన్నాల మనోజ్, పొన్నాల యశ్వంత్, పొన్నాల అజయ్, పొన్నాల సజన్, పొన్నాల సాగర్, పొన్నాల అనిల్, గాజుల నగేష్, ఆసంపల్లి హరీష్, అరికెళ్ల ప్రశాంత్, బొంకురి వంశీ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి సగౌరవంగా భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు. కాగా నూతనంగా పార్టీలో చేరిన అభ్యర్థులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గజమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రజలంతా తోడై ఉండాలని యువత పార్టీలో చేరారని అన్నారు.

ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాకుండా చిన్న తరహా పరిశ్రమలు నడిచే విధంగా నాణ్యమైన విద్యుత్తు అందజేస్తున్న ఘనత బిఆర్ఎస్ కు దక్కుతుందన్నారు. గత తొమ్మిది ఏళ్ళుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పథకాల అమలు ఏ పార్టీ చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరుపేద మహిళల కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుల కోసం రైతు బంధు రైతు బీమా తదితర పథకాలను అమలు చేశారని అన్నారు నూతనంగా నిరుపేదల ఇండ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడానికి బిసి బంద్ పథకం క్రింద 50 మందికి రూ.1లక్ష రూపాయల ఆర్థిక రుణ సహాయం ప్రభుత్వం అందజేయనున్న దని అన్నారు. ముసలి కన్నీరు కారుస్తూ మోసం చేస్తే పార్టీల మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రాంతాలలో దమ్ముంటే అర్హులైన వారికి రూ.4 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు కార్యకర్తలు చర్చపెట్టి వివరించాలని ఆయన సూచించారు రాబోయే రోజుల్లో తిరిగి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ముందుగా రంగంపల్లి నుంచి పెద్దపల్లి వరకు టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, కొలిపాక శ్రీనివాస్, గాదె మాధవి, సాబీర్ ఖాన్, పెంచాల శ్రీధర్, పైడ రవికుమార్, కొమిరిశెట్టి శ్రీకాంత్, ఖదీర్ ఖాన్, గొట్ట మహేష్ , దేవనంది దేవరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండు రంగయ్య, వైద శ్రీనివాస్, బంక అశోక్ , కందుకూరి అనిల్ , కుక్క కనకరాజు, వెన్నం రవీందర్, పల్లె మధు, కాశిపాక వాసు, ఎండి అస్గర్, ఉప్పు రమేష్, ఎండి రఉఫ్, జాకీర్ హుస్సేన్, గొట్టేముక్కుల శ్రీనివాన్ బొంకూరి అఖిల్, సముద్రాల రాజ్ కుమార్ గౌడ్, అడప సంతోష్, కుక్క మనోజ్ లతోపాటు సుల్తానాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్ట మహేష్, ఎండి రఫీక్, ఏకశిలా శ్రీనివాస్, వహీద్, రమాకాంత్, బీఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మాటలను బీ ఆర్ ఎస్ నాయకులు వక్రీకరించారు

మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సంధర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి యుఎస్ఏ లో ప్రవాస భారతీయుడు మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తే 24 గంటల కరెంటు ఇవ్వగలుగుతారని అడిగిన ప్రశ్నకు బదులుగా, తెలంగాణలో కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నుండి 9 సంవత్సరాలలో కరెంట్ సప్లై పై 60 వేల కోట్ల అప్పులు చేసి రైతులకు ఈరోజు వరకు కూడా 24 గంటల కరెంటు ఎక్కడ కూడా రావడం లేదని రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీఆర్ ఎస్ నాయకులు ఎగురుతున్నారని, రైతులకు 24 గంటల 3 ఫేజ్ కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటలకు త్రీ ఫేస్ కరెంట్ పోతే పొద్దున వస్తుందని, రైతులకు ఇచ్చే కరెంట్ 8 గంటల నుండి 10 గంటల కన్నా ఎక్కువ రావడం లేదన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎక్కడ కూడా వడ్ల కట్టింగ్ చేయలేదన్నారు. తడిచిన, రంగు మారిన, మొలకచ్చిన, ఒక్క గింజ తరుగు లేకుండా ఆ రోజు ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన కరెంటు ఇస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల రామూర్తి గారు, భుష్ణవేన సురేష్ గౌడ్,కదర్ల శ్రీనివాస్, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిల్లా మల్లయ్య, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండి సర్వర్ పాషా, కొమ్మ శ్రీనివాస్, కరెంగుల రమేష్, బొంకురి అవినాష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మేకల పోచాలు, ఆర్కుటి సంతోష్, గన్నమనేని తిరుపతి రావు, చెవుల తిరుపతి, దేవరకొండ రాజు, నూగిల్లా వీరేశం, అంగడి కుమార్, తూముల మహేష్, బొంకురి నర్సయ్య, తమ్మడబోయిన శ్రీనివాస్, సోనాయి టెంకమ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే..: తీర్మానాన్ని ఆమోదించిన యూఎస్ సెనెట్ కమిటీ

వాషింగ్టన్: సరిహద్దుల విషయంలో భారత్‌ను పదే పదే కవ్విస్తున్న చైనాకు అగ్రరాజ్యం అమెరికాగట్టి షాకిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్‌భారత్‌లో అంతర్భాగమేనని గుర్తించింది.ఈ మేరకు యూఎస్ సెనెట్ కమిటీ తీర్మానాన్ని ఆమోదించింది. భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటించిన కొద్ది వారాలకే ఈ ప్రకటన వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది.చైనా, అరుణాచల్ ప్రదేశ్ మధ్య ఉన్న మెక్‌మోహన్ రేఖనే అంతర్జాతీయ సరిహద్దుగా ఈ తీర్మానం గుర్తిస్తోంది. అమెరికా.. అరుణాచల్‌ను భారత్‌లో అంతర్భాగంగా చూస్తుందని దీంతో స్పష్టమవుతోంది. అలాగే ఒకే రకమైన అభిప్రాయాలు కలిగిన భాగస్వాములతో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు ఆ తీర్మానం పేర్కొంది. ఇక ఇప్పుడు దీనిపై సెనెట్‌లో పూర్తిస్థాయి ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇదిలా ఉంటే.. అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా దక్షిణ టిబెట్ అని పిలుస్తుంది. దీనిని భారత ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ఆ రాష్ట్రం భారత్‌తో విడదీయలేని , అంతర్భాగమని గట్టిగా వినిపిస్తోంది.



# జనసేన ట్రాప్ లో వైసీపీ

ఏలూరు, జూలై 14,వలంటీర్లు సేకరించే డేటాతో ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుంది'అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఒక్క ఆరోపణ ఏపీలో రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఒక్కమాట లక్షల మంటలకు దారి తీసింది. అప్పటి వరకు ఉన్న రాజకీయ ముఖచిత్రం ఈ వ్యాఖ్యలతో చేంజ్ అయిపోయింది. వైసీపీ వర్సెస్ జనసేనగా మారిపోయింది. నాలుగు రోజులుగా ఈ దుమారం తీవ్రమవుతుందే కానీ ఎక్కడా తగ్గడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ విశ్లేషకులకు సైతం అంతుచిక్కడం లేదు. ఈ రాజకీయ పోరును చూస్తుంటే పవన్ ట్రాప్‌లో వైసీపీ పడిందా?, వైసీపీ ట్రాప్‌లో పవన్ కల్యాణ్ పడ్డారా?, అసలు ఏపీ రాజకీయాల్లో ఎవరు ఎవరి ట్రాప్‌లో పడ్డారు అనేదానిపైనే చర్చ జరుగుతుంది. జగన్ ట్రాప్‌లో పవన్ కల్యాణ్ పడ్డారా లేక పవన్ కల్యాణ్ ట్రాప్‌లో జగన్ పడ్డారా అనేది ఎంత వరకు వాస్తవమో తెలియదు కానీ వలంటీర్ల వ్యవస్థపై గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుండడం మాత్రం వాస్తవం అనే చెప్పాలి. ఇప్పటి వరకు వలంటీర్ ఇంటికి రావడం వివరాలు తెలుసుకోవడం..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం వరకే తెలుసు కానీ రాష్ట్రవ్యాప్తంగా ఇంతలా చర్చకు దారి తీసిన సందర్భాలు లేవు. కానీ పవన్ కల్యాణ్ ఒక్కమాటతో ఇప్పుడు వలంటీర్లు రాజకీయ కేంద్ర బిందువుగా మారిపోయారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా వైసీపీ ఎంతో మంచి జరుగుతుందని చెప్తుంటే పవన్ కల్యాణ్ మాత్రం చెడు జరుగుతుందని ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉన్నారు. రూ.5 వేలు జీతం తీసుకుంటూ వలంటీర్లు ఎంతో సేవ చేస్తున్నారని వారంతా గొప్ప మానవతావాదులని వైసీపీ చెప్తుంటే...అసలు వలంటీర్ వ్యవస్థ వెనుక ఉన్న పొలిటికల్ లోగుట్టును..ఎన్నికల స్ట్రాటజీని పవన్ కల్యాణ్ బట్టబయలు చేశారు. దీంతో పవన్ కల్యాణ్ ట్రాప్‌లో వైసీపీ పడినట్లేనని రాజకీయ విశ్లేషకులు సైతం చెప్తున్నారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. దౌర్జన్యంతో కూడిన క్రిమినల్ రాచరికం రాజ్యమేలుతుంది. దీనికి ప్రైవేటు ఆర్మీ వాలంటీర్లే కారణం. వలంటీర్లు ప్రజల నుంచి డేటా సేకరిస్తున్నారు. ఆ డేటాను సంఘ విద్రోహ శక్తులకు వెళ్తోంది. ఫలితంగా ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుంది.' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏలూరు సభలో ఆరోపించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ భగ్గుమంది. ఏకంగా మంత్రులు, వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ పవన్ కల్యాణ్‌పై విమర్శల దాడి చేశారు. చివరకు కోర్టులో కేసులు వేశారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయితే దళిత వలంటీరు కాళ్లు కడిగారు. అయినా వర్కౌట్ కాలేదు. ఏం చేసినా పవన్ కల్యాణ్ మాత్రం తగ్గేదే లే అంటున్నారు. ఇక వలంటీర్లు అయితే రోడ్డు పైకి వచ్చి నిరసనలు చేపట్టారు. దిష్టిబొమ్మదగ్ధం చేశారు. అక్కడితో ఆగిపోలేదు పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం వరకు వెళ్లారు. పవన్ కల్యాణ్ మాదిరిగా తాము ఏ ఇంట్లో ఒంటరి మహిళలు ఉన్నారు. ఎవరికి పెళ్లిళ్లు కాలేదని ఎంక్వైరీ చేయడం లేదని వైసీపీ కౌంటర్ ఇచ్చింది. అంతేకాదు పవన్ కల్యాణ్‌ను చూస్తే ఆడపిల్లలు సైతం పరారైపోతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. అయినప్పటికీ పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గలేదు. మరింత దూకుడు పెంచారు. వైసీపీ ప్రభుత్వం బలమైన సమాంతర వ్యవస్థగా వలంటీర్ల వ్యవస్థను తీర్చిదిద్దిందని ఆరోపించారు. దానిని ప్రజలపై వదిలారు. ఆ వ్యవస్థ ప్రజల్లోకి బలంగా చొచ్చుకెళ్లింది. కేవలం రూ.5 వేల జీతంతో వారిని కట్టిపడేశారు. అతేంద్రియమైన శక్తిని వారికి కట్టబెట్టారు. వారిని కట్టుబానిసలు చేసుకున్నారు. అయితే వారికిచ్చిన శక్తిని తన రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ మార్చారు అంటూ పవన్ కల్యాణ్ వైసీపీ వ్యూహాన్ని బయటపెట్టారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా జరుగుతున్న ఉపయోగాలు కంటే.. చెడు ఎక్కువ ఉందని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారనే ప్రచారం జరుగుతుంది.వలంటీర్ల వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆసరాగా తీసుకుని వైసీపీ ప్రజాప్రతినిధులు అటు సోషల్ మీడియా టార్గెట్ చేసింది. పవన్‌పైనా జనసైనికులపైనా తీవ్ర విమర్శలు చేసింది. డిబేట్లలో మాటల తూటాలు పేలాయి. దీంతో పవన్ కల్యాణ్ ఇంకాస్త పదును పెంచారు. వలంటీర్ల వ్యవస్థ విషయంలో పూర్తి స్టడీ చేసి మరీ రంగంలోకి దిగారు. తనకు వలంటీర్లపై వివక్ష లేదంటూనే తానెందుకు అలా మాట్లాడానో వివరణ ఇచ్చారు. అదే సమయంలో ఈ వ్యవస్థపై పోరాటం చేస్తానని ప్రకటించారు. అదే తరుణంలో వలంటీర్లు సేకరించిన ఈ డేటాను హైదరాబాద్ నానక్ రామ్ గూడలోనా ఎఫ్ఓఏ అనే సంస్థకు ఇచ్చిందని పవన్ కల్యాణ్ ఆధారాలతో సహా బయటపెట్టారు. వాలంటీర్లు సేకరిస్తున్న సున్నితమైన డేటా ఎక్కడికి వెళ్తుంది.. ఎటుపోతోంది..? అని పవన్ ప్రశ్నించారు. వలంటీర్లకు రోజుకు కేవలం రూ.164.38 పైసలు వేతనం ఇస్తూ జగ్గు భాయ్ చేయిస్తున్న పాడు పనిలో భాగం కావొద్దని వాలంటీర్లకు తెలియజేశారు. వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తే కేంద్రం తీసుకువచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ ప్రకారం శిక్ష తప్పదని పవన్ హెచ్చరించారు. వాలంటీర్లతో తనకు ఇబ్బంది కాదని. జనసేనకు – జగ్గు భాయ్‌కి మధ్య జరిగే యుద్ధమిదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తనకు జరిగే సున్నితమైన అంశం అని జనసేనాని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.వాలంటీర్ల డేటా సేకరణ, అది నిక్షిప్తం చేస్తున్న చోటు, ఈ మొత్తం తతంగంపై జనసేన న్యాయ పోరాటం చేస్తుందని చెప్పారు. దిష్టి బొమ్మలు తగలబెడితేనో, ఫోటోలను చెప్పులతో కొడితేనో తాను వెనక్కు తగ్గే వ్యక్తిని అసలు కాదన్నారు.' నేను వాలంటీర్లు అందరినీ అనడం లేదు. తప్పు చేస్తున్న వారినే అంటున్నాము. అందరూ భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు. వాలంటీర్లు సేకరించిన డేటా వాట్సప్ గ్రూపుల్లో బయటకు వెళ్తోంది. మీరు అందరూ సేకరించిన డేటా హ్యాక్ చేయడానికి ఒక్క వ్యక్తి చాలు. అయినా ప్రజల ఇంటి గుట్టు వాలంటీర్లకు ఎందుకు తెలియాలి..? వారి పరిధిలోని ఇళ్లలో ఎవరు పుష్పవతి అయినా, గర్భవతి అయినా వాలంటీర్లకు తెలియాల్సిన అవసరం ఏంటి..? మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారు అనేది వాలంటీర్లకు ఎందుకు..? .' అని జనసేనాని నిలదీశారు.'జగన్ లేనప్పుడు, వాలంటీర్లు లేనప్పుడు పింఛన్లు ఇవ్వలేదా..?, దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పట్లోనే పింఛన్లు అందరికీ అందేవి. ఈ వాలంటీర్లు వచ్చాకే పింఛన్లు ఇస్తున్నారా..?' అని పవన్ కల్యాణ్ నిలదీశారు. 'ఆడబిడ్డలు ఉన్నవారు చాలా జాగ్రత్త. మన ఇంటి ఆడబిడ్డ బయటకు వెళ్తేనే మనం ఎప్పుడు వస్తుందా అని భయపడతాం. మనం ఇచ్చే సమాచారమే జగ్గు భాయ్ ఆస్తి,బలం. వాలంటీర్లు ఆధార్, ఓటర్ కార్డ్, పాన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, బిల్డింగ్ డీటెయిల్స్, ఇంట్లోని వారి పూర్తి వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, ఒంటరి, వితంతు మహిళల వివరాలు, యువతులు వివరాలు, వేలిముద్రలు, ఐరిస్, వంశ పారంపర్యం కూడా తెలుసుకుంటున్నారు. డేటా తీసుకోవడానికి వాలంటీర్లకు కనీసం నియమ నిబంధనలు, మోరల్ కోడ్ కూడా లేవు. వాలంటీర్ల విషయంలో నాకు ఎలాంటి వ్యక్తిగత ఇబ్బంది లేదు. మనం ఒకరికి ఇల్లు అద్దెకు ఇవ్వాలంటేనే ఎన్నో ఆలోచిస్తాం. అలాంటిది మన ఇంట్లోకి నేరుగా వచ్చేస్తున్న వాలంటీర్లను ఎందుకు అడ్డుకోలేకపోతున్నాం. డేటా ఇవ్వకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామంటే కుదరదు. సంక్షేమ పథకాలు పొందడం అనేది పౌరునిగా ప్రాథమిక హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కచ్చితంగా సంక్షేమం అందించాల్సిందే. ప్రభుత్వం అందించే సంక్షేమం వ్యక్తిగత వ్యవహారం కాదు అది ప్రజల ఉమ్మడి వ్యవహారం.' అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. మొత్తానికి పవన్ కల్యాణ్ వలంటీర్ల వ్యవస్థపై చేసిన కామెంట్స్ వైసీపీని ఇరుకున పడేసిందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ విమర్శలు చేస్తూనే ఉన్నప్పటికీ పవన్ సంధించే ప్రశ్నలకు మాత్రం సమాధానాలు చెప్పలేకపోతుంది. ఇకపోతే పవన్ కల్యాణ్ నెక్స్ట్ టార్గెట్ గ్రామ సచివాలయ వ్యవస్థపైనేనని ప్రచారం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు గ్రామ సచివాలయ వ్యవస్థను ఎందుకు తీసుకొచ్చారు? అంటూ పవన్ కల్యాణ్ చెప్పకనే తన మరోపోరాటం ఏదో చెప్పేశారు.

# జోరు పెంచిన ఏపీసీసీ

విజయవాడ, జూలై 14, ఏపీలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తెచ్చేందుకు ఆ పార్టీ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర విభజన తర్వాత అధ్యక్షులు మారినా పార్టీ పరిస్థితి మాత్రం మెరుగు పడలేదు. కర్ణాటకలో గెలుపుతో ఏపీలో కూడా శక్తి పుంజుకోడానికి ఆ పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఏపీలో దాదాపుగా కనుమరుగైన కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపే ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ఏపీసీసీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన మౌన సత్యాగ్రహం కార్యక్రమం విజయవంతం కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ లో పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిన కాంగ్రెస్ పార్టీకి సత్యాగ్రహ కార్యక్రమం ఒక విధంగా ఊపిరి అందించింది.2024 జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్ని సెమీ ఫైనల్స్‌గా అపార్టీ భావిస్తోంది. కర్ణాటక గెలుపుతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నాయకత్వం ఆదేశించింది. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కర్ణాటక ఇచ్చిన విజయంతో మిగిలిన రాష్ట్రాలలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికలు రచిస్తోంది.నాలుగు రాష్ట్రాల్లో ఓటర్లు కాంగ్రెస్ పక్షాన ఉంటే మాత్రం 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే బీజేపీకి ప్రధాన ప్రత్యర్థి అవుతుందని అంచనా వేస్తున్నారు. యూపీఏ భాగస్వామ్య పక్షాలు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో పని చేయడానికి ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉండదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతోనే రాహుల్ గాంధీకి కూడా బీజేపీని వ్యతిరేకించే రాజకీయాల పక్షాలకు నాయకత్వం వహించే అవకాశాలు దక్కుతాయని భావిస్తున్నారు.ఈ అంశాలు అన్నీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ? విజయం సాధించడానికి కాంగ్రెస్ అధిష్టానం తన సర్వ శక్తులూ ఒడ్డి పోరాడుతోంది.కాంగ్రెస్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే పరిస్థితులు కనబడకపోయినా.. అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన, ఏపీ ప్రధాన కార్యాలయంలో సందడి మొదలైంది. వారంలో నాలుగు రోజులు ఆంధ్రరత్న భవన్ లోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఎప్పుడూ సమావేశాలు, సమీక్షలూ నిర్వహిస్తూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. మరో మూడు రోజులు రాష్ట్ర పర్యటనల్లో భాగంగా జిల్లాల్లో పర్యటిస్తున్నారు?.ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని ప్రయత్నిస్తున్నారు.2014 రాష్ట్ర విభజన తరువాత దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ కు ఎదురుగాలి వీచింది. అప్పటి వరకు కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కనీసం కార్పొరేటర్ సీటు గెలవడం కూడా కష్టంగా మారింది. కార్యకర్తలు లేక, నేతలు రాక కొన్ని సంవత్సరాలు ఆంధ్రరత్న భవన్ వెలవెల బోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్ ను గాడిన పెట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. తన అనుభవంతో గ్రూపు రాజకీయాలను సమన్వయం చేసుకుంటూ పార్టీలో జవ సత్వాలు నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రరత్న భవన్ లోనే మకాం వేసి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని సంకేతాలు పంపుతున్నారు.విజయవాడ కేంద్రంగా రాష్ట్ర కాంగ్రెస్‌కు శస్త్ర చికిత్స చేసి మరలా పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉండే ప్రత్యేక సంస్కృతి భిన్నంగా గ్రూపుల్ని కట్టడి చేయడంలో అధిష్టానం కూడా గిడుగు రుద్రరాజుకు భరోసా ఇచ్చింది. పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సహాయ, సహకారాలు అందిస్తోంది. ఒకప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉంటూ ప్రస్తుతానికి కొంత దూరమైన మైనార్టీలు, ఎస్సీలు, బీసీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు.బీజేపీ యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని భావిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పెద్దల ఆధ్వర్యంలో 13 జిల్లాల మైనార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు.యూసీసీలో అభ్యంతరకరమైన అన్ని అంశాలపై చర్చించారు. ఎస్సీ, బీసీ నేతలతో కూడా నిరంతరం మంతనాలు జరుపుతూ పాత కేడర్ ను మరలా సొంత గూటికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందరినీ కలుపుకుపోవడం ద్వారా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బోణీ కొట్టాలని ప్రయత్నం చేస్తోంది

## రైతును చంపేసిన టమాటా ధర



తిరుపతి, జూలై 14, మదనపల్లెలో రైతును దారుణంగా హత్య చేశారు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు. టమాటా పంటపై వచ్చిన భారీగా ఆదాయం రావటంతో ఆయనపై కొందరు కన్నేసినట్లు తెలుస్తోంది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.రైతుకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు... ఇలా అనేక సంఘటనలు చూశాం..! చూస్తూనే ఉన్నాం. పెట్టిన పెట్టుబడి రాక...ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న రైతులను చాలా మందిని చూశాం. అయితే గత కొంత కాలంగా దేశవ్యాప్తంగా టమాటకు భారీ డిమాండ్ పెరిగింది. ఏకంగా కిలో ధర 150 రూపాయలకు చేరిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక టమాటలకు ఏపీలోని మదనపల్లె ఎంతో ఫేమస్...! ఈ ప్రాంతంలో కొన్ని వేల ఎకరాల్లో పంటను సాగు చేస్తుంటారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా చేయగా... భారీగా డిమాండ్ పెరగటంతో రైతులకు పెద్ద ఎత్తున లాభం దక్కింది. లక్ష రూపాయల ఆదాయం వారి దరికి చేరింది. కట్ చేస్తే... ఈ ఆదాయమే ఓ రైతు ప్రాణాన్ని బలి తీసుకుంది. వచ్చిన డబ్బులపై కన్నేసిన కొందరు వ్యక్తులు... ఆ రైతును అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలో వెలుగు చూసింది.మదనపల్లి – బోడిమల్లదిన్న గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి టమాటా పంట పండించి మార్కెట్లో అమ్ముతూ ఉంటాడు. టమాటా రేటు భారీగా పెరగడంతో గత 20 రోజుల్లోనే 30 లక్షల రూపాయల రాబడి వచ్చింది. డబ్బు కోసం ఆయనని హత్య చేయాలని కొందరు వ్యక్తుల కన్ను ఆయన మీద పడింది. బైక్ పై వస్తుండగా అడ్డగించిన దుండగులు... నోట్లో గుడ్డలు కుక్కి కాళ్ళు చేతులు కట్టేసి హత్య చేశారు. అయితే ఈ మర్డర్ తెలిసినవారి పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. పలువురు వ్యాపార వేత్తల మీద కూడా అనుమానం వ్యక్కం చేస్తున్నారు. 30 లక్షలు రావాల్సిన అమౌంట్ బిల్లులు మృతదేహం వద్ద లభ్యమయ్యాయి. ఈ వివరాలే ఈ కేసులో కీలకంగా మారనున్నట్లు తెలుస్తోంది.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక ఆధారాలను లభ్యం చేసుకున్నారు. డాగ్ స్వాడ్ తో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. దర్యాప్తు టీమ్ ఏర్పాటు చేయటంతో పాటు.... నిందితులను పట్టుకోవటంపై దృష్టి పెట్టారు.

# ఇక ఆర్టిఫిషియల్ యాంకర్...

హైదరాబాద్, జూలై 14, వార్తలు చదువుతున్నది" అని చెబుతుంటే మన ముందు తరం వాళ్లు చెవులు రిక్కించి మరీ రేడియో ఆన్ చేసుకుని న్యూస్ వినే వాళ్లు. టీవీ వచ్చాక అందరూ వార్తలు చూడడం మొదలు పెట్టారు. ఆ తరవాత టెక్నాలజీ మారుతూ వచ్చింది. న్యూస్ ఛానల్స్ పెరిగాయి. జర్నలిజం అప్‌డేట్ అయింది. న్యూస్ ప్రజంటేషన్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. వార్తలకు అదనపు హంగులు జోడించడం ట్రెండ్ అయింది. మరి ట్రెండ్ ఎప్పుడూ ఒక్కటే ఉండదుగా. అప్‌డేట్ అవుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే అందరినీ ఆశ్చర్యపరిచే ట్రెండ్ ఇప్పుడు మొదలైంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన యాంకర్‌లతో వార్తలు చదివిస్తున్నాయి న్యూస్ ఛానల్స్. ప్రపంచంలోనే తొలిసారి చైనాలో 2018 ఫిబ్రవరిలో జిన్హూ అనే న్యూస్ ఏజెన్సీ తొలి ఏఐ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. అందరూ ఇది చూసి నివ్వెరపోయారు. ఇప్పుడిదే టెక్నాలజీతో ఇండియాలోని న్యూస్ ఛానల్స్ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యాంకర్‌లను తెరపైకి తీసుకొస్తున్నాయి. వాటితో వార్తలు చదివిస్తున్నాయి. భారత్‌లో ఒడిశా టీవీ ఇటీవలే లిసా పేరిట ఏఐ ఒనిఇఫ్త్రనీతీని ప్రవేశపెట్టింది. ఒరియాతో పాటు ఇంగ్లీష్‌లోనూ ఈ యాంకర్ వార్తల్ని గడగడా చదివేస్తోంది. ఆమె ఏఐ తయారు చేసిన యాంకర్ అంటే ఎవరూ నమ్మలేరు. అంత మాయ చేసేసింది టెక్నాలజీ. చాలా సహజంగా వార్తల్ని చదివేసింది. చీరకట్టు, బొట్టుతో కట్టి పడేసింది. ఒరియా, ఇంగ్లీష్ మాత్రమే కాదు. అతి త్వరలోనే మరి కొన్ని భాషల్లోనూ ఈ ఏఐ యాంకర్ వార్తలు చదివేస్తుందని ఒడిశా టీవీ వెల్లడించింది. అంతకు ముందు ఓ హిందీ న్యూస్ ఛానల్ కూడా ఏఐ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. కన్నడలోనూ ఓ న్యూస్ ఛానల్ సౌందర్య పేరిట ఏఐ యాంకర్‌తో వార్తలు చదివిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో కువైట్ న్యూస్ పేరుతో ఓ ఏఐ యాంకర్‌ని పరిచయం చేసింది. అంతకు ముందు మార్చి నెలలో చైనాకు చెందిన పీపుల్స్ డెయిలీ ఛానల్ రెన్ పేరుతో ఓ యాంకర్‌ని తెరపైకి తీసుకొచ్చింది. ఆడియెన్స్‌తో ఇంటరాక్ట్ అవడం ఈ యాంకర్ స్పెషాల్టీ. నిజానికి...డెవలపర్స్ కి ఇలా యాంకర్‌లని క్రియేట్ చేయడం చాలా సులువైన పనే అంటున్నారు ఎక్స్‌పర్ట్‌లు. వీటితో లాభమేంటంటే...

24 గంటల పాటు రెస్ట్ లేకుండా వీటితో వార్తలు చదివించొచ్చు. పైగా మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో. మరో హైలైట్ ఏంటంటే..ఓ సారి తప్పు చదివితే దాన్ని కరెక్ట్ చేసుకుని ఇంకెప్పుడూ అలా చదవకుండా ప్రోగ్రామింగ్ చేసుకోవచ్చు. అయితే...ఈ ఏఐ యాంకర్‌ల వల్ల అసలు యాంకర్ల ఉద్యోగాలకు ఎసరు తప్పదేమో అన్న ఆందోళన మొదలైంది. ఇప్పటికే కొన్ని ఇండస్ట్రీల్లో మనుషులకు బదులుగా టెక్నాలజీయే అన్ని పనులు చక్కబెడుతోంది. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, గూగుల్ లాంటి బడా కంపెనీలు ఏఐ వచ్చాక కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. ఈ ఏడాది అమెరికాలో జరిగిన లేఆఫ్‌లకు 5% వరకూ ఏఐ కారణంగా ఉంది. అలా అని అప్‌డేటెడ్‌గా లేకుంటే మార్కెట్‌లో అవుట్‌డేట్ అవుతాం కదా అని బదులిస్తున్నాయి ఆయా సంస్థలు. మొత్తానికి ప్రస్తుతానికి ఏఐ యాంకర్ల ట్రెండ్ మాత్రం గట్టిగానే నడుస్తోంది.

## టెక్కలి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్

టెక్కలిసబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి టెక్కలి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు పై రోగులకు అడిగితెలుసుకున్నారు. రోగులు అక్కడి సేవలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయండంతో అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రైవేట్ క్లినిక్కుల్లో ప్రభుత్వ వైద్యులు కనబడితే తక్షణ చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. డ్యూటీ డాక్టర్ టైమింగ్ 9 నుంచి 4 వరకు ఉండాలని సూచించారు. మందుల పంపిణి స్టోర్ లో ఐ డ్రాప్స్ మాయం కావడం అయన గుర్తించారు. తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. స్టోర్ సూపర్వైజర్ శాలరీలో కట్ చేసేందుకు ఆదేశాలు జారీ చేసారు. రిజిస్టర్స్ లో అన్ని అవకతవకలు కనిపిస్తున్నాయి అని సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా ఆస్పత్రిలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఉద్యోగులు గుండెల్లో రైలు పరిగెత్తించారు.

## పట్టపగలు కౌలు రైతు హత్య

**వరుసకు తాత అయిన వ్యక్తిని నరికిన మనవడు**
**కత్తితో సహా పోలీస్ స్టేషన్లో లొంగుబాటు**
**మృతుడు గురజాడ వాసిగా గుర్తింపు**

ఉయ్యూరు పాత కక్షలు నేపథ్యంలో కౌలు రైతు హత్యకు గురైన దుర్ఘటన ఉయ్యూరు పట్టణం బైపాస్ రోడ్ లో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది ఉయ్యూరు పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన జంపాన జ్ఞానేశ్వర్ గౌడ్ (47)పట్టణ పరిధిలో బైపాస్ రోడ్ లో ఉన్న ఓ రైతుకు చెందిన పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు . ఈ క్రమంలో ఉయ్యూరు పట్టణానికి చెందిన మైనర్ బాలుడు తండ్రి ఆ పొలం పక్కనే కౌలు భూమి సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో వారి ఇరువురు మధ్య గత కొన్నాళ్లుగా వివాదం జరుగుతుంది ఈ నేపథ్యంలో పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకునేందుకు వచ్చిన జ్ఞానేశ్వర్ గౌడ్ ను అదును చూసి మాటువేసి బాలుడు, జ్ఞానేశ్వర్ గౌడ్ తెచ్చిన కత్తితోనే అతనిని మెడ పై నరికి హత్యకు పాల్పడ్డాడు మైనర్ బాలుడు కావడంతో వెంటనే ఉయ్యూరు పట్టణ పోలీస్ స్టేషన్కు కత్తితో సహా వెళ్లి లొంగిపోయాడని పట్టణ ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు.

## రామాంజనేయరెడ్డి అరెస్టు అక్రమం

కడప మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సోదరుడు రామాంజనేయ రెడ్డి పై వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడంతో రాజకీయం రగులుకుంది. ఆయన సోదరుడు కుమారుడు రాజేష్ రెడ్డి మాట్లాడుతూ భూ స్థల వివాదంలో సెటిల్మెంట్ జరిగినప్పుడు రామ్మోహన్ రెడ్డి అస్వస్థతకు గురై చనిపోయాడని, రామాంజనేయరెడ్డి కి ఎటువంటి సంబంధం లేకపోయినా రాజకీయం పులిమి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రోద్బలంతో ఓ పత్రికలో వచ్చిన కథనం ప్రకారం కేసు నమోదు చేయటం ఘోరమైన చర్య అని రాజేష్ రెడ్డి ధ్వజమెత్తాడు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలు, రామాంజనేయరెడ్డిని కేసులో ఇరికించారని రాజేష్ రెడ్డి అన్నాడు. చనిపోయిన రామ్మోహన్ రెడ్డి సోదరి శాంతమ్మ రామాంజనేయ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తెలిపిన పోలీసులు రామాంజనేయరెడ్డి పై కేసు నమోదు చేశారని రాజేష్ రెడ్డి మండిపడ్డారు.

## ట్రినిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కాకినాడ రమణయ్యపేట ఆంజనేయ నగర్ ఆదర్శ వయోవృద్ధుల ఆశ్రమంలో ట్రినిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ షాలిని మాట్లాడుతూ వృద్ధాప్యంలో కీళ్లకు సంబంధించిన వ్యాధులు వేధించే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కీళ్లలో నొప్పి లేదా వాపు, చర్మంపై ఎర్రటి మచ్చలు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కండరాల బలహీనత తదితర లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ శాలిని తెలిపారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు శారీరికంగా అనారోగ్యంగా ఉన్నా వైద్యులను సంప్రదించలేని పరిస్థితి అని అన్నారు.

# ప్లెయిన్ (సాదా) చీరతో ఈ స్టైలిష్ బ్లౌజ్ డిజైన్‌లను ఎంచుకోండి



స్టైలిష్‌గా కనిపించాలంటే, చీర స్టైలింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, తద్వారా మీ లుక్ అందంగా కనిపిస్తుంది. దీని కోసం, మీరు మీ శరీర రకాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. మనందరికీ చీర కట్టుకోవడం అంటే చాలా ఇష్టం, కానీ దానికి స్టైలిష్ లుక్ రావడానికి చాలా వస్తువులు కొంటాం. మరోవైపు, ఈ రోజుల్లో సాదా చీరలు చాలా ట్రెండీగా ఉన్నాయి మరియు మీరు బ్లౌజ్‌కి స్టైలిష్ లుక్‌ని ఇవ్వడానికి స్టైల్ చేయవచ్చు. ఆఫీసు డెస్క్ పైన వీటిని పెట్టుకోండి, కెరీర్ అద్భుతంగా మారుతుంది అనేక రకాల సాదా చీరలు ఉన్నాయి మరియు చాలా సార్లు మన చీర యొక్క నమూనా ప్రకారం ఖచ్చితమైన జాకెట్టును కనుగొనలేము. కాబట్టి ఈ రోజు మేము మీకు సాదా చీరతో స్టైల్ చేయగల కొన్ని స్టైలిష్ బ్లౌజ్ డిజైన్‌లను మీకు చూపించబోతున్నాం. అలాగే, మీ లుక్ అప్‌టు డేట్‌గా కనిపించేలా దానికి సంబంధించిన స్టైలింగ్ చిట్కాను మేము మీకు ఇక్కడ తెలియజేస్తాము. ఆఫ్ షోల్డర్ స్టైలిష్ లుక్ ఈ రోజుల్లో ఆఫ్ షోల్డర్ నెక్‌లైన్ చాలా ట్రెండ్‌లో ఉంది. ఈ రకమైన బ్లౌజ్‌ని ఏదైనా ఫాబ్రిక్‌పై తయారు చేయవచ్చని మరియు ఇది చాలా స్టైలిష్‌గా ఉంటుందని దయచేసి చెప్పండి. అలాగే, ఈ రకమైన నివఇఎశ్రీతినివ తో, మీరు జుట్టు కోసం ఒక సొగసైన ఓపెన్ కేశాలంకరణను ఎంచుకోవచ్చు. ఇది కాకుండా, మీరు తక్కువ మెస్సీ బన్ హెయిర్‌స్టైల్‌ను కూడా ఎంచుకోవచ్చు. మరోవైపు, మీకు విశాలమైన భుజాలు ఉంటే, మీరు ఈ రకమైన బ్లౌజ్‌ని కూడా దాటవేయవచ్చు. ఊబకాయం వారసత్వంగా వస్తుంది.. తినుడు తగ్గిస్తే తగ్గిపోతుంది.. ఇవి అపోహలా? నిజాలా? బ్రాలెట్ జాకెట్టు మీరు ఈ రకమైన బ్రాలెట్ బ్లౌజ్‌ని ప్రత్యేకంగా శాటిన్ చీరతో ధరించవచ్చు. మీరు మార్కెట్‌లో కూడా అలాంటి బ్లౌజ్‌లు రెడీమేడ్‌గా దొరుకుతాయని మీకు తెలియజేద్దాం. దాదాపు రూ.500 నుండి రూ.1000 వరకు మీకు ఈ రకమైన బ్రాలెట్ బ్లౌజ్‌లు మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీకు కావాలంటే, మీరు స్లీవ్‌లపై బహుళ-లేయర్ గొలుసును వర్తింపజేయడం ద్వారా స్టైలిష్ రూపాన్ని ఇవ్వవచ్చు మరియు మీ రూపాన్ని అప్‌గ్రేడ్ చేయవచ్చు. అప్పులు, కలహాలు, మనశ్శాంతి లేకపోవడం.. ఇంట్లోని నెగటివ్ ఎనర్జీనే కారణం - ఇలా తన్నితరిమేయండి! రఫుల్ చీర జాకెట్టు రఫుల్ చీరలు తమలో తాము చాలా స్టైలిష్ లుక్‌ను ఇస్తాయి, అయితే ఇది చాలా సాదాసీదాగా ఉంటుంది. ఈ రకమైన ప్లెయిన్ చీరను స్టైలిష్‌గా మార్చడానికి, మీరు బ్లౌజ్‌ని ఫ్రింజ్ డిటైలింగ్‌తో స్టైల్ చేయవచ్చు. అటువంటి జాకెట్టుతో నగల కోసం డైమండ్ పనిని ఎంచుకోండి. అలాగే, మీరు జుట్టు కోసం ఓపెన్ కర్ల్స్ కేశాలంకరణను పొందవచ్చు. రూపాన్ని మరింత ఆకర్షణీయంగా చేయడానికి, మీరు అనుకూలీకరించిన బెల్ట్ శైలిని కలిగి ఉండవచ్చు. సాదా చీరతో ధరించే బ్లౌజ్ డిజైన్‌లు మరియు దానిని స్టైలిష్‌గా మార్చడానికి చిట్కాలు మీకు నచ్చినట్లయితే, ఈ కథనాన్ని భాగస్వామ్యం చేయడం మర్చిపోవద్దు. అలాగే, దిగువ వ్యాఖ్య విభాగంలో ఈ కథనంపై మీ అభిప్రాయాన్ని మాకు తెలియజేయండి. ఇలాంటి మరిన్ని కథనాలను చదవడానికి తెలుగు బోల్డ్ స్కైని



# ఆఫీసు డెస్క్ పైన వీటిని పెట్టుకోండి, కెరీర్ అద్భుతంగా మారుతుంది



వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో ఏ వస్తువు ఎక్కడ ఉండాలో కూడా జీవితంపై ప్రభావం చూపిస్తుంది. చిన్న చిన్న అంశాలే కదా అని నిర్లక్ష్యం చేసిన వాటి వల్ల కూడా జీవితం ప్రభావితం అవుతుంది. ప్రతి ఒక్కరూ జీవితంలో ప్రశాంతంగా ఉండాలని, ఆనందంగా, సంతోషంగా సాగాలని అనుకుంటారు. దంపతుల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి గొడవలు లేకుండా సంతోషంగా ఉండాలనే ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. మంచి జీవితం కోసం, జీతం కోసం చాలా మంది ఉద్యోగులు బాగా కష్టపడుతుంటారు. అయినా సరైన ఫలితాలు రావు. ఆదాయం కూడా అంతంతమాత్రంగానే ఉంటుంది. మిగతా వారి కంటే ఎక్కువగా కష్టపడ్డా గుర్తింపు ఉండదు. ఇలాంటి ఒడిదొడుకులు చాలా మంది జీవితాల్లో ఉంటాయి. అలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని చిన్న చిన్న పనులు చేయాలని సూచిస్తున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రెంచ్ కిస్, ఫ్రెంచ్ టోస్ట్.. ఇవేవీ ఫ్రాన్స్‌కు చెందినవి కావా? వ్యాపారంలో అయినా, ఉద్యోగంలో అయినా కొన్ని నియమాలు పాటించడం వల్ల మంచి ఫలితం అందుకుంటారు. ఈ నియమాల ప్రకారం చాలా రకాల శుభ ఫలితాలు వస్తాయి. ఉద్యోగులు తాము పని చేసే చోట, ఆఫీసు డెస్క్ పైన కొన్ని వస్తువులు ఉంచుకుంటే వాస్తు శాస్త్రం ప్రకారం మంచి జరుగుతుంది. బాంబూ ప్లాంట్: వాస్తు ప్రకారం పని చేసే డెస్క్ పైన వెదురు మొక్కను ఉంచుకోవడం వల్ల మంచి జరుగుతుంది. బాంబూ ప్లాంట్ ప్రతికూలతను తొలగించి, అనుకూల శక్తిని ఆకర్షిస్తుంది. అందుకే బాంబూ ప్లాంట్ ను లక్కీ బాంబూగా పిలుస్తుంటారు. డెస్క్ పై ఉంచే బాంబూ ప్లాంట్ వల్ల మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. విషయాలను సానుకూల దృక్పథంలో చూడటం మొదలవుతుంది. అది ఈ బాంబూ ప్లాంట్ అదృష్టాన్ని తీసుకువస్తుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. బంగారు నాణెలు: బంగారు నాణెలతో ఉన్న ఓడ తరహా బొమ్మలు గిఫ్ట్ షాపుల్లో కనిపిస్తుంటాయి. వీటిని డెస్క్ పైన పెట్టుకోవడం వల్ల వాస్తు శాస్త్రం ప్రకారం మంచి జరుగుతుంది. వ్యాపారంలో కూడా డెస్క్ లపై వీటిని ఉంచుకోవడం వల్ల లాభాలు వస్తాయి. బంగారు నాణెల ఓడ సానుకూలతను తీసుకువస్తుంది. అనుకూలతను ఆకర్షిస్తుంది. దీనిని డెస్క్ పై పెట్టుకోవడం వల్ల కెరీర్ లో పురోగతి లభిస్తుంది. వృత్తి జీవితంలో ఒడిదొడుకులు ఎదుర్కొనే వారు తప్పకుండా ఈ చిట్కా పాటిస్తే మంచి ఫలితాలను చూస్తారు. అప్పులు, కలహాలు, మనశ్శాంతి లేకపోవడం.. ఇంట్లోని నెగటివ్ ఎనర్జీనే కారణం - ఇలా తన్నితరిమేయండి! గాజు వస్తువులు: వాస్తు ప్రకారం డెస్క్ పైన గాజు వస్తువులు లేదా క్రిస్టల్ వస్తువులు ఉంచితే సానుకూల శక్తిని ఆకర్షిస్తుంది. స్ఫటికంతో చేసిన వస్తువులు, గాజుతో చేసిన పేపర్ వెయిట్ లు, క్రిస్టల్ బొమ్మలు ఉంచుకోవడం వల్ల అదృష్టం కలిసి వస్తుంది వాస్తు శాస్త్రం చెబుతోంది. ఇవి ప్రతికూల శక్తులను తొలగించి, అనుకూల శక్తులను ఆకర్షిస్తాయి. పిరమిడ్: ఆఫీసు డెస్క్ పైన పిరమిడ్ ఉంచుకోవడం మంచి చేస్తుంది. చెక్క, గాజు లాంటి వాటితో తయారు చేసిన పిరమిడ్ తరహా వస్తువులు సానుకూల శక్తులను ఆకర్షిస్తాయి. మరికొన్ని వాస్తు చిట్కాలు: ఆఫీసు డెస్క్ అయినా, వ్యాపారంలో డెస్క్ అయినా శుభ్రంగా ఉంచుకోవాలి. చిందరవందరగా ఉన్న డెస్క్, చెత్తాచెదారంతో ఉన్న డెస్క్ ప్రతికూల శక్తులను ఆకర్షిస్తుంది. చూడటానికి కూడా బాగుండదు. సరిగ్గా ఉంచిన డెస్క్ చూడగానే మనస్సుకు పాజిటివ్ ఫీల్ వచ్చేస్తుంది. ఆఫీసులో వాయువ్య దిశలో కూర్చోవడం వాస్తు శాస్త్రం ప్రకారం మంచిది. సహజమైన వెలుగు ప్రసరించే చోటును ఎంచుకోవడం మంచిది. ఆతిబఇశ్రీజీతిఎవతీ: ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

# జంట అరటిపండ్లు తింటే కవల పిల్లలు పుడతారనేది నిజమేనా? దీని గురించి ఒక ఆసక్తికరమైన విషయం..

సాధారణంగా అరటి పళ్ళు కొనడానికి వెళ్లినప్పుడు అక్కడ అరటి గెలలో నుండి అరటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు మన కళ్ళు ఆ అరటి గెల మీద ఉంటాయి. ఇంకా చెప్పాలంటే అందులో జంట అరటి పండ్లు కనబడితే చాలు ఆశ్చర్యంగా చూస్తుంటాము. అలా జంట అరటి పండ్లు కొందరికి ఇష్టం మరికొందరు పిల్లలు జంట అరటి పండ్లు తినకూడదని కొనకుండా వెళుతుంటారు. అంతే కాదు జంట అరటి పండ్లు తింటే కవల పిల్లలు పుడతారనే అపోహ కూడా ప్రజల్లో ఉంది. అసలు ఇలాంటి జంట అరటి పండ్లు తినవచ్చా..తింటే ఏమవుతుంది? దేవుడికి సమర్పించవచ్చా లేదా వంటి కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. అరటి పండును కొబ్బరికాయతో పాటు ఏదైనా దేవత పూజకు లేదా ఏదైనా శుభకార్యాలకు సమర్పిస్తారు. పురాణాల ప్రకారం అరటి పండు దైవిక రూపం కాబట్టి అరటిపండుకు ప్రత్యేక హోదా ఉంది. మరియు ఇది దేవలోకంలో రంబ యొక్క రూపంగా భావిస్తారు. శుక్రవారం రాశి ఫలాలు: కన్య, తుల మరియు ధనుస్సుతో సహా ఈ 3 రాశుల వారు అకస్మికంగా డబ్బు పొందుతారు.. పెళ్లికాని వారు ఇలాంటి అరటిపండు తినకూడదని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే ఈ రకమైన అరటిపండ్లు తింటే వారికి పెళ్లి తర్వాత కవలలు పుడతారని నమ్ముతారు. ఈ కారణం తప్ప, ఇతర హానికరమైన సమస్యలు లేవు. ఒక జంట అరటిపండ్లు తింటే కవలలు పుడతారని భారతీయులే కాదు ఫిలిప్పీన్స్ కూడా నమ్ముతారు. అంటే గర్భిణీ స్త్రీ తన మొదటి మూడు నెలల్లో జాయింట్ అరటిపండు తింటే, ఆమెకు ఖచ్చితంగా కవలలు పుడతారని నమ్ముతారు. ఆంధ్ర రుచులు: బంగాళదుంపలతో కరకరలాడే ఫ్రెంచ్ ఫ్రైస్ అలాగే కొందరు జంటలు కవలలు కావాలని



కోరుకుంటారు. కాబట్టి వారు రెండు అరటిపండ్లు తింటారు. అయితే ఈ మాట ఎంతవరకు నిజం అనే ప్రశ్న చాలామందిలో మెదులుతోంది. ఇక్కడ సమాధానం ఉంది. నిజానికి, ఒక జత అరటిపండ్లు కవలలను ఉత్పత్తి చేస్తాయనే ఆలోచన శాస్త్రీయంగా ఎక్కడా నిరూపించబడలేదు. అరటిపండు తినడం ఆరోగ్యానికి మంచిది. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. గర్భిణీ స్త్రీలకు కూడా పొటాషియం అవసరం.కాబట్టి గర్భిణీలు తినవచ్చు. సగటు అరటిపండులో 450 ఎఱ పొటాషియం ఉంటుంది. ఒక జంట అరటిపండ్లలో 900 ఎఱ పొటాషియం కూడా ఉంటుంది. మన శరీరానికి అవసరమైన పొటాషియంలో 40% ఒక రోజులో మనకు లభిస్తుంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు ఒక జత అరటిపండుతో సహా అరటిపండ్లను ఎక్కువగా తినకూడదని చెబుతారు. అయితే కొందరు తమకు కవలలు కావాలని ఒక జత అరటిపండ్లు తింటారు. ఆఫీసు డెస్క్ పైన వీటిని పెట్టుకోండి, కెరీర్ అద్భుతంగా మారుతుంది నిజానికి ఒకట్రెండు అరటిపండ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల విసర్జన ఎక్కువగా జరగడం, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడం, అంతర్గత రక్తస్రావం, గుండె కొట్టుకునే వేగం తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# వాషింగ్ మెషిన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి, ఈ సింపుల్ టిప్స్‌తో పాడవకుండా కాపాడుకోవచ్చు

చాలా మంది వాషింగ్ మెషీన్ లో బట్టలు ఉతికేస్తుంటారు తప్పా దానిని శుభ్రంగా ఉంచుకోవడం గురించి పెద్దగా పట్టించుకోరు. వాషింగ్ మెషిన్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకుంటే దాని సర్వీస్ ఎక్కువ రోజులు వస్తుంది. అలాగే దుమ్ము ధూళి, మురికి పేరుకుపోయి పాడవకుండా ఉంటుంది. మరి వాషింగ్ మెషిన్ ను జాగ్రత్తగా ఎలా చూసుకోవాలి, పాడవకుండా ఉండాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం. వాషింగ్ మెషిన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి: ఒక కప్పు వెనిగర్, కొద్దిగా బేకింగ్ సోడా వేసి ఆ మిశ్రమాన్ని వాషింగ్ మెషీన్ డిటర్జెంట్ బాక్స్ లో వేసుకోవాలి. ఇప్పుడు వాషింగ్ మెషిన్ లో బట్టలేవీ వేయకుండానే రన్ చేయాలి. అలాగే 5- 10 నిమిషాల పాటు రన్ అయ్యాక వాషింగ్ మెషీన్ ఆఫ్ చేసుకోవాలి. వాటర్ డ్రైన్ అయిన తర్వాత శుభ్రమైన క్లాత్ తీసుకుని లోపల డ్రమ్ శుభ్రం చేసుకోవాలి. అలాగే ఫ్రంట్ డోర్ వాషింగ్ మెషిన్లు అయితే డోర్ వద్ద ఆగిన నీటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేసుకుంటే పాచి పట్టకుండా ఉంటుంది. తర్వాత డోర్ ఓపెన్ చేసి కాసేపు అలా వదిలేయాలి. ఇలా చేస్తే లోపల తడి పోయి పొడిగా ఉంటుంది. అప్డజీనిటతీజీఎజీజీని 3: ప్రధాని, అంబాని అయినా సరే శ్రీవారి ఆశీస్సులు కావాలి, చంద్రాయన్ 3 కోసం తిరుమలలో ఇస్రో టీం.. డిటర్జెంట్ బాక్స్ శుభ్రం చేసుకోవాలి: డిటర్జెంట్ బాక్స్ పురుగుల స్వర్గంగా, ఇరుక్కుపోయిన వాషింగ్ పౌడర్ తో అచ్చుగా ఉంటుంది. సాధ్యమైతే, మొత్తం సొరుగును బయటకు తీసి, ఒక పాత టూత్ బ్రష్ తో శుభ్రం చేసుకోవాలి. ఫిల్టర్ ను అన్ బ్లాక్ చెయ్యాలి: ఈ ఫిల్టర్ వెచ్చని మరియు తేమతో కూడి ఉంటుంది కనుక, దీనిలో కూడా పురుగులు ఎక్కువ జమ అవుతాయి. దీనిని ఎప్పటికప్పుడు ఖాళీగా ఉంచాలి. లోపలి చెత్త తీసేయాలి. లోపల జమ అయిన మురికిని అంతా తీసేయాలి. వాషింగ్ మెషిన్ జాగ్రత్తగా చూసుకోవడానికి మరిన్ని చిట్కాలు: వాషింగ్ మెషిన్‌ను గోడకు దగ్గరగా పెట్టకూడదు. దీని వల్ల వెనక ఉండే పైపులు దెబ్బతింటాయి. వాషింగ్ మెషిన్ పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలి. వాషింగ్ మెషిన్లకు పౌడర్లకు బదులు లిక్విడ్ డిటర్జెంట్లు వాడటం మంచిది. పౌడర్లు వాడటం వల్ల అవి మెషిన్ లో పేరుకుపోయే అవకాశాలు ఉంటాయి.

# శ్రావణమాసంలో శ్రీశైల దర్శనం ఎంతో పుణ్యం.. అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయి

శ్రావణం మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన నెల. శ్రావణ మాసాన్ని పరమేశ్వరుడికి అంకితం చేస్తారు. ఈ నెలలో శివారాధాన వల్ల సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. శక్తి మేర, మనస్ఫూర్తిగా చేసే పూజలకు శివుడు సంతోషిస్తాడని అంటారు. ఈ మాసంలో చేసే పూజతో దైవానుగ్రహం లభిస్తుందని నమ్మకం. హిందూ సనాతన ధర్మం ప్రకారం, తెలుగు మాసాల్లో శ్రావణ మాసానికి ఎంతో విశిష్టత ఉంది. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసాన్ని అత్యంత పవిత్రమైన నెలగా పరిగణిస్తారు. తెలుగు సంవత్సరంలో ఐదో నెల శ్రావణ మాసం. ఏటా జులై, ఆగస్టు నెలల్లో వస్తుంది. పౌర్ణమి రోజుల చంద్రుడు శ్రవణం నక్షత్రంలో కలిసిన రోజు కాబట్టి ఈ నెలను శ్రావణం అంటారు. దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలంటే శ్రావణమాసంలో ఇలా చేయండి తెలుగు పంచాంగం ప్రకారం జులై 18వ తేదీ నుంచి శ్రావణ మాసం మొదలు కానుంది. ఈ సంవత్సరం అధిక శ్రావణం వస్తోంది. జులై 18 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు అధిక శ్రావణం.. ఆగస్టు 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు నిజ శ్రావణం రానుంది. శ్రావణ మాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో ఒకటిగా భావిస్తారు. ఈ నెలలో శివారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని భక్తుల విశ్వాసం. శ్రావణమాసంలో శ్రీశైల దర్శనం: శ్రావణమాసంలో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకుంటే ఎంతో మంచి జరుగుతుందని పెద్దలు చెబుతుంటారు. శ్రీశైలం మల్లికార్జున ఆలయం శివుని 12 జ్యోతిర్లింగాలలో ఒకటి. పార్వతీ దేవి యొక్క 18 శక్తి పీఠాల్లో శ్రీశైలం ఒకటి. ఆంధ్రప్రదేశ్ లో శ్రీశైలం మల్లికార్జున ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. అలాంటి ఈ దేవాలయాన్ని శివునికి ఇష్టమైన శ్రావణ మాసంలో దర్శించుకుంటే మంచి జరుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. శ్రావణమాసంలో శ్రీశైల శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామిని దర్శించుకుంటే వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని అంటారు. చీడపీడతో, దిగుబడి తగ్గడం లాంటి అనేక సమస్యలతో బాధపడే రైతులు ఈ నెలలో శ్రీశైల క్షేత్రాన్ని దర్శించుకుంటే పొలాలు సమృద్ధిగా ఉంటుందని అంటారు. పాడి రైతులకు కూడా ప్రయోజనం ఉంటుందని చెబుతారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధి చెందిన ఈ శివాలయాలను మీరు ఎప్పుడైనా సందర్శించారా..తప్పకుండా సందర్శించండి శ్రీశైల క్షేత్రాన్ని ఏ మాసంలో దర్శిస్తే ఏ ఫలితం ఉంటుందంటే.. 1. చైత్రమాసం సకల శుభాలు కలుగుతాయి. ఎన్నో యజ్ఞాలు చేసిన ఫలితం లభిస్తుంది. ఆయుష్షు పెరుగుతుంది. 2. వైశాఖ మాసం కష్టాలు తీరుతాయి. లక్ష గోవులను దానం చేసినంత ఫలితం లభిస్తుంది. 3. జ్యేష్ఠ మాసం కోరికలు నెరవేరుతాయి. గోవులను బంగారంతో అలంకరించి దానం చేసినంత ఫలితం లభిస్తుంది. 4. ఆషాఢమాసం కోటి గోవులను శివాలయాలకు దానం ఇచ్చినంత ఫలితం లభిస్తుంది. బంగారు రాశులను దానం చేసిన పుణ్యఫలం వస్తుంది. 5. శ్రావణమాసం పొలాలు, పాడి పశువులు సమృద్ధిగా పెరుగుతాయి. పండితులకు దానం చేసినంత పుణ్యం వస్తుంది. 6. భాద్రపదమాసం పండితులకు కోటి కపిల ఆవులను దానం చేసినంత ఫలితం వస్తుంది. 7. ఆశ్వయుజమాసం పాపాలన్నీ తొలగిపోతాయి. అష్టైశ్వర్యాలు లభిస్తాయి. 1000 కన్యాదానాలు చేసినంత పుణ్యం. 8. కార్తీకమాసం గొప్ప యజ్ఞంగా పరిగణించే వాజపేయ యాగం చేసినంత ఫలితం వస్తుంది. 9. మార్గశిరమాసం పాపాలన్నీ తొలగిపోతాయి. పౌండరీకయాగం చేసిన ఫలం లభిస్తుంది. 10. పుష్యమాసం పాపాలు హరిస్తాయి. మహర అతిరాత్రయోగం చేసిన ఫలం లభిస్తుంది. 11. మాఘమాసం శ్రేయస్సు కలుగుతుంది. భక్తులకు రాజసూయయాగం చేసిన ఫలితం లభిస్తుంది. 12. ఫాల్గుణమాసం తరగని సంపదలు కలుగుతాయి.



# స్వీయ నియంత్రణ పాటిస్తూ.. అనుభవమున్న ఆటగాడిలా..



టీమ్ఇండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్ గురించే ఇప్పుడు అంతటా చర్చ. అరంగేట్ర టెస్టు లోనే అదరగొట్టిన ఈ కుర్రాడి ఆటతీరుకు అందరూ ఫిదా అవుతున్నారు.టీమ్ఇండియా జెర్సీ ధరించిన తొలి టెస్టు మ్యాచ్‌లోనే.. జట్టు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్తా ఏంటో చూపించాడు. ఈ క్రమంలో ఎన్నో రికార్డులను అధిగమించాడు. ఐపీఎల్‌లో అదరగొట్టినా.. తొలి టెస్టులోనే అద్భుత ప్రదర్శన చేసినా.. ఈ స్థాయికి చేరుకోవడానికి అతడు ఎన్నో కష్టాలు పడ్డాడు.ఈ 21 ఏళ్ల కుర్రాడు.. ఈ ఐపీఎల్ (ఎఖఒ 2023) సీజన్‌లో రాజస్థాన్ జట్టు తరఫున అదరగొడుతున్న సమయంలోనే పలువురు మాజీలు అతడిపై ప్రశంసల వర్షం కురిపించారు. భవిష్యత్‌లో టీమ్ఇండియా (ఎవజీఎ ఎనిటతిజీ)కు తప్పక ఆడతాడని.. అద్భుతాలు చేస్తాడని అప్పుడే చెప్పారు. ఈ క్రమంలోనే అతడు ఐపీఎల్ తర్వాత చిఅ ఈతినిజీశ్రీలో స్టాండ్‌బై ఆటగాడిగా వెళ్లాడు. ఇప్పుడు వెస్టిండీస్‌తో టెస్టు జట్టుకు ఎంపికై.. తొలి మ్యాచ్‌లోనే అదరగొడుతున్నాడు. ఇక 2013 ఐపీఎల్ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి 163 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 625 పరుగులు చేశాడు. ఇందులో ఒక శతకం, 5 అర్ధ శతకాలు ఉన్నాయి.21 ఏళ్ల యశస్వి జైస్వాల్.. తొలి టెస్టులోనే ఎంతో అనుభవమున్న ఆటగాడిగా ఆడుతున్నాడు. అథనాజే బౌలింగ్‌లో శతకానికి చేరుకోగా.. హెల్మెట్ తీసి.. చేతులు పైకెత్తి తన శతక సంబరాలను చేసుకున్నాడు. అయితే.. మూడంకెల స్కోరుకు చేరుకోవడానికి ఎంతో ఓపికగా ఆడాడు. ఎందుకంటే డొమినికా పిచ్‌లో పరిస్థితులు అలా ఉన్నాయి. ఇక్కడ పలువురు సెంచరీలు చేసిన రికార్డులు ఉన్నా.. ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే ఇప్పటి వరకూ ఎవరూ శతకం సాధించలేదు.ఇక పిచ్ స్లోగా ఉంది. టర్న్, స్పాంజీ బౌన్స్.. రెండింటికీ సహకరిస్తోంది. ఔట్‌ఫీల్డ్ కూడా చాలా నెమ్మదిగా ఉంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లియే తొలి బౌండరీ బాదేందుకు 81 బంతులు తీసుకున్నాడంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆడాలంటే ఎంతో అనుభవం ఉండాలి. అయినప్పటికీ.. శతకాన్ని నమోదు చేసి గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు యశస్వి. ఇక సెంచరీ పూర్తి కాగానే.. కాస్త దూకుడు పెంచాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 14 ఫోర్లతో 143 పరుగుల వద్ద ఉన్నాడు.జైస్వాల్‌కు ఇంతకుముందు ఐపీఎల్‌లో ఆడిన అనుభవమే ఎక్కువగా ఉంది. అక్కడంతా ధానాధన్ బ్యాటింగే. అయితే టెస్టులకు వచ్చేసరికి స్వీయ నియంత్రణ పాటించడం ఎంతో ముఖ్యం. బంతిని నిశితంగా గమనిస్తూ.. పరుగులు చేయడానికి అవసరమైన సమయం తీసుకునేందుకే జైస్వాల్ సిద్ధమయ్యాడు. అలాంటి నియంత్రణ పాటిస్తూ.. అవకాశం వచ్చినప్పుడల్లా షాట్లకు ప్రయత్నించాడు జైస్వాల్. ముఖ్యంగా పేసర్లను టార్గెట్ చేస్తూ.. పరుగులు రాబట్టాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత ఖాతా తెరిచేందుకు 16 బంతులను తీసుకున్నాడు. అక్కడి నుంచి నిలకడైన ఆటతీరుతో ఇన్నింగ్స్ కొనసాగిస్తున్నాడు. ముఖ్యంగా.. పేసర్లను టార్గెట్ చేశాడు.వారి నుంచి 155 బంతులనెదుర్కొని 82 పరుగులు చేశాడు. స్పిన్నర్ల విషయంలో ఆచితూచి ఆడాలని నిర్ణయించుకున్నాడు. బంతి బాగా టర్న్ అవుతున్న సమయంలో.. కార్న్‌వాల్, వారికన్ బౌలింగ్‌లో పెద్ద షాట్లకు వెళ్లకుండా చాలా నెమ్మదిగా ఆడాడు. ద్విశతకం దిశగా వెళ్తున్న జైస్వాల్.. మరెన్నో రికార్డులు బద్దలు కొట్టాలని టీమ్ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు.ఇక జైస్వాల్ క్రికెట్ స్టోరీ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ముంబయిలో టెంట్ కింద నివసించడం, పానీ పూరీ విక్రయించడం.. ఇలా ఎన్నో కష్టాల అనంతరం అతడి క్రికెట్ జర్నీ ప్రారంభమైంది.

# అలాంటి సమయంలోనూ రెండు మార్గాలు.. నేను ఎంచుకొన్నదదే: అశ్విన్



భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ . తాజాగా విండీస్‌తో జరుగుతున్న మొదటి టెస్టులోనూ ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు.దీంతో అన్ని ఫార్మాట్లలోనూ 700కిపైగా వికెట్లు పడగొట్టిన మూడో భారతీయ బౌలర్‌గా మారాడు. అశ్విన్ కంటే ముందు అనిల్ కుంబ్లే (953), హర్భజన్ సింగ్ (707) ఉన్నారు. విండీస్‌తో టెస్టు సిరీస్ ముగిసేలోపు హర్భజన్‌ను అధిగమించే అవకాశం అశ్విన్‌కు ఉంది. ఇలాంటి సీనియర్ బౌలర్‌ను కూడా టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ ఇటీవల ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ లో బెంచ్‌కే పరిమితం చేసింది. ఇదే విషయంపై ఇప్పటికే చాలాసార్లు స్పందించిన అశ్విన్.. తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఒడుదొడుకుల గురించి వెల్లడించాడు."కెరీర్‌లో ఎత్తుపల్లాలు లేని ఆటగాడు, మనిషే లేడు. ప్రతి ఒక్కరూ ఏదొక సమయంలో వీటిని ఎదుర్కొని ఉంటారు. తీవ్ర ఒడుదొడుకుల్లో ఉన్నప్పుడు కూడా మన ఎదుట రెండు మార్గాలు ఉంటాయి. అందులో ఒకటి.. దాని గురించే మాట్లాడుతూ ఉండటం.. కోపంతో ఎవరితోనూ మాట్లాడకుండా ఉండటం, ఫిర్యాదులు చేసుకుంటూ పోవడంతోనే సరిపెట్టేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల మన కెరీర్ ముందుకు సాగదు. దాదాపు అక్కడితో ఆగిపోతాం.ఇక రెండో ఆప్షన్ కూడా ఉంది. కెరీర్‌లో ఎదురైన ఒడుదొడుకుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలి. నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగితే కెరీర్ గాడిన పడటం ఖాయం. భోజనం చేసి, అందరితో చక్కగా మాట్లాడి హాయిగా పడుకుని ప్రశాంతంగా గడపడమే నా దృష్టిలో మంచి రోజు. ఆ తర్వాత అవన్నీ మరిచిపోయి.. మళ్లీ కొత్తగా రోజును ప్రారంభించాలి. కానీ, ఇలా ప్రయాణించడం అంత సులువేం కాదు. అయితే.. కెరీర్‌లో వచ్చిన తీవ్ర ఒడిదొడుకులకూ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎందుకంటే అవి లేకపోతే సక్సెస్ సాధించలేం" అని అశ్విన్ తెలిపాడు.

# భారత జట్టుకు ఊహించని షాకిచ్చిన బంగ్లాదేశ్.. అయితే సిరీస్ మాత్రం...



2023- మిర్పూర్: బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల క్రికెట్ జట్టు క్లీన్‌స్వీప్ ఆశలకు ఆతిథ్య జట్టు గండికొట్టింది.ఆఖరి టి20లో బంగ్లా ఊహించని షాక్ ఇచ్చింది. గురువారం జరిగిన చివరిదైన మూడో మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ బృందం నాలుగు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ చేతిలో బోల్తా పడింది. దీంతో సిరీస్‌ను 3-0 గెలవాలనుకున్న భారత్ 2-1తో సరిపెట్టుకుంది.మొదట భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 102 పరుగులే చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (1), షఫాలీ వర్మ (11) సహా అందరు మూకుమ్మడిగా విఫలమయ్యారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (40; 3 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (28; 4 ఫోర్లు) ఆదుకున్నారు. ప్రత్యర్థి బౌలర్లలో రబియా ఖాన్ 3, సుల్తానా 2 వికెట్లు తీశారు. తర్వాత బంగ్లా 18.2 ఓవర్లలో 6 వికెట్లకు 103 పరుగులు చేసి గెలిచింది.ఓపెనర్ షమీమా సుల్తానా (46 బంతుల్లో 42; 3 ఫోర్లు) గెలిపించే బాధ్యత తీసుకుంది. భారత బౌలర్లలో దేవిక వైద్య, మిన్ను మణి చెరో 2 వికెట్లు తీశారు. ఓవరాల్‌గా మహిళల జట్టుకు బంగ్లా చేతిలో ఇది మూడో ఓటమి. ఈ మూడు మ్యాచ్‌లకూ హర్మన్‌ప్రీత్ కౌరే కెపె?టన్‌గా వ్యవహరించింది. ఈ పర్యటనలో తదుపరి మూడు వన్డేల ద్వైపాక్షిక సిరీస్ కూడా ఇదే వేదికపై 16న జరిగే తొలి వన్డేతో మొదలవుతుంది.

# రోహిత్ శర్మ అరుదైన రికార్డు! ప్రపంచంలోనే...



వెస్టిండీస్‌తో తొలి టెస్టు సందర్భంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో 3500 పరుగుల మార్కును అందుకున్నాడు.కాగా విండీస్ పర్యటనలో భాగంగా భారత జట్టు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో తొలి మ్యాచ్ ఆడుతోంది.ఇందులో భాగంగా ఇరు జట్ల మధ్య డొమినికా వేదికగా బుధవారం టెస్టు ఆరంభమైంది. ఈ క్రమంలోరెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా2 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. తద్వారా 162 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఇక విండీస్‌తో టెస్టుతో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన యశస్వి జైశ్వాల్ సెంచరీ సాధించాడు.రోహిత్ శర్మకు జోడీగా ఓపెనర్‌గా బరిలోకి దిగి ప్రస్తుతం 143 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇదిలా ఉంటే.. హిట్‌మ్యాన్ సైతం ఈ మ్యాచ్‌లో శతకంతో సత్తా చాటాడు. 221 బంతుల్లో 103 పరుగులు సాధించాడు. రోహిత్‌కు టెస్టుల్లో ఇది పదో సెంచరీ. ఈ క్రమంలో రోహిత్ టెస్టుల్లో 3500 పరుగులు పూర్తి చేసుకున్నాడు.తద్వారా మూడు ఫార్మాట్లలో ఈ మైలురాయిని అందుకున్న రెండవ బ్యాటర్‌గా హిట్‌మ్యాన్ నిలిచాడు. రన్‌మెషీన్ విరాట్ కోహ్లి తర్వాత ఈ ఘనత సాధించి రికార్డుల్లోకెక్కాడు. అదే విధంగా.. టీమిండియా తరఫున టెస్టుల్లో 3500 పరుగుల మార్కును అందుకున్న 20వ బ్యాటర్‌గా నిలిచాడు.కోహ్లి, పుజారా, రహానేఈ జాబితాలో కోహ్లి(8,479), ఛతేశ్వర్ పుజారా (7,195), అజింక్య రహానే (5,066) తదితరులు యాక్టివ్ క్రికెటర్లలో రోహిత్ కంటే ముందు వరుసలో ఉన్నారు.

# విండీస్‌పై సెంచరీ.. స్టీవ్ స్మిత్‌ను సమం చేసిన రోహిత్ శర్మ




వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో సెంచరీ సాధించిన యశస్వి జైస్వాల్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయాడు.అరంగేట్ర టెస్టు కావడంతో అంతా అతడి గురించే చర్చ. ఇదే సమయంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ (103) కూడా శతకం బాదేశాడు. యశస్వితో కలిసి తొలి వికెట్‌కు 229 పరుగులు జోడించాడు. ఓ జట్టుపై వికెట్ నష్టపోకుండా ఆధిక్యం సాధించడం ఇదే తొలిసారి. విండీస్ 150 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. అదేవిధంగా రోహిత్ శర్మకిది టెస్టుల్లో పదో శతకం. ఈ ఏడాది రెండో సెంచరీతో అలరించాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆసీస్‌పై శతకం బాదాడు. దీంతో మూడు ఫార్మాట్లలో కలిపి మొత్తం సెంచరీల సంఖ్య 44కి చేరింది. టీ20ల్లో 4, వన్డేల్లో 30 శతకాలు సాధించాడు. ఈ క్రమంలో ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌తో సమంగా నిలిచాడు. స్మిత్ కూడా ఇప్పటి వరకు 44 సెంచరీలు చేశాడు. టెస్టుల్లో 32, వన్డేల్లో 12 శతకాలు ఉన్నాయి.రోహిత్ శర్మ 2013లో వెస్టిండీస్‌పైనే టెస్టుల్లోకి అరంగేట్రం చేశాడు. తన తొలి మ్యాచ్‌లో 177 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు. అయితే ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆ మ్యాచ్ జరిగింది. ఆ సిరీస్‌లో వరుసగా రెండో సెంచరీ కూడా నమోదు చేశాడు. తాజాగా ఇప్పుడు చేసిన శతకం విండీస్‌పై మూడోది కావడం విశేషం. ఇక విదేశాల్లో రోహిత్‌కిది రెండో శతకం మాత్రమే. రెండేళ్ల కిందట (2021లో) ఇంగ్లాండ్‌పై 127 పరుగులు చేశాడు. భారత్ తరఫున పది అంతకంటే ఎక్కువ టెస్టు సెంచరీలు చేసిన 17వ ఆటగాడు రోహిత్ శర్మ. టెస్టు కెరీర్‌లో 3500+ పరుగులు చేసిన 20వ భారత బ్యాటర్. ప్రస్తుతం రోహిత్ 51 టెస్టుల్లోని 86 ఇన్నింగ్స్‌ల్లో 45.97 సగటుతో 3,540 పరుగులు చేశాడు.

# అతడు ఇటుకలు విసిరేసినట్లుంది.. విండీస్ బౌలర్ యాక్షన్‌పై విరాట్!



వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో విరాట్ కోహ్లి నిలకడైన ఆటను ప్రదర్శించాడు. రెండో రోజు ఆట ముగిసేసమయానికి యశస్వితో తో కలిసి క్రీజ్‌లో నిలిచాడు.స్వల్ప వ్యవధిలో రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (6) ఔట్ కావడంతో విరాట్ బ్యాటింగ్‌కు దిగాడు. విండీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆచితూచి ఆడాడు. తాను ఎదుర్కొన్న 81వ బంతిని బౌండరీగా మలిచాడంటే అతడి ఆటతీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే, రెండో రోజు ఆట సందర్భంగా విరాట్ కోహ్లి విండీస్ కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ బౌలింగ్‌పై అసహనం వ్యక్తం చేశాడు. బ్రాత్‌వైట్ బౌలింగ్‌పై చేసిన వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో వినిపించినట్లు వార్తలు వచ్చాయి.యశస్వి జైస్వాల్‌తో విరాట్ కోహ్లి "అతడు (బ్రాత్‌వైట్) ఇటుకలు విసిరేసినట్లు బౌలింగ్ చేస్తున్నాడు" అనే అర్థంలో వ్యాఖ్యలు చేసినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. అయితే, బ్రాత్‌వైట్ బౌలింగ్ శైలిపై గతంలోనూ అనుమానాలు తలెత్తాయి. 2019లోనూ విండీస్ పర్యటనకు భారత్ వెళ్లినప్పుడు ఇలాంటి ఆరోపణలే మన ఆటగాళ్లు చేశారు. అంతకుముందు 2017లోనూ ఇలాంటి విమర్శలు వచ్చాయి. అయితే, ఐసీసీ మాత్రం బ్రాత్‌వైట్ బౌలింగ్ యాక్షన్‌లో ఎలాంటి తప్పేం లేదని, నిబంధనలకు అనుగుణంగానే ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇప్పుడు విరాట్ మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయడంతో కొత్త చర్చకు తెరలేసింది. కానీ, బ్రాత్‌వైట్ బౌలింగ్‌పై ఫీల్డ్ అంపైర్లకు విరాట్ కోహ్లి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. కేవలం తన భాగస్వామ్య బ్యాటర్‌తోనే పంచుకోవడంతో ఇప్పటికైతే వివాదమేమీ కాలేదు.

# నిరాశపరచిన తిలక్ వర్మ.. చేతులెత్తేసిన పుజారా, సూర్యకుమార్, సర్ఫరాజ్ ఖాన్

వెస్ట్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2023 ఫైనల్లో సౌత్ జోన్ జట్టు పట్టు బిగించే దిశగా అడుగులు వేస్తుంది. మూడో రోజు టీ విరామం సమయానికి ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 67 పరుగుల లీడ్‌తో కలుపుకుని మొత్తంగా 195 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది.సెకెండ్ ఇన్నింగ్స్‌లో సౌత్ జోన్ 4 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసి, ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. రికీ భుయ్ (21), సచిన్ బేబీ (18) క్రీజ్‌లో ఉన్నారు. సౌత్ జోన్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ (3)



నిరాశపరచగా.. మయాంక్ అగర్వాల్ (35), హనుమ విహారి (42) పర్వాలేదనిపించారు.కావేరప్ప దెబ్బకు కుప్పకూలిన వెస్ట్ జోన్..ఈ మ్యాచ్‌లో కర్ణాటక పేసర్ విధ్వత్ కావేరప్ప (7/53) దెబ్బకు వెస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలింది. వెస్ట్ జోన్ బ్యాటర్లలో పృథ్వీ షా (65) ఒక్కడే అర్ధసెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. టీమిండియా స్టార్ ప్లేయర్లు ఛతేశ్వర్ పుజారా (9), సూర్యకుమార్ యాదవ్ (8) దారుణంగా విఫలం కాగా.. అప్‌కమింగ్ హీరో అంటూ ఊదరగొట్టబడుతున్న సర్ఫరాజ్ ఖాన్ డకౌటై నిరాశపరిచాడు. కావేరప్పతో పాటు విజయకుమార్ వైశాఖ్ (2/33), కౌశిక్ (1/26) వికెట్లు పడగొట్టారు.అంతకుముందు సౌత్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 213 పరుగులకు ఆలౌటైంది. హనుమ విహారి (63) అర్ధసెంచరీతో రాణించగా.. తిలక్ వర్మ (40), మయాంక్ అగర్వాల్ (28), వాషింగ్టన్ సుందర్ (22 నాటౌట్) పర్వాలేదనిపించారు. షమ్స్ ములానీ (3/29), నగవస్వల్లా (2/62), చింతన్ గజా (2/27), డి జడేజా (2/33), సేథ్ (1/47) సౌత్ జోన్‌ను దెబ్బకొట్టారు.




# తమన్నా ముంబై పరిచయాల్ని తుటాల్లా దించుతోందిగా!



మిల్కీబ్యూటీ తమన్నా టాలీవుడ్ లో ఏ రేంజ్ లో సక్సెస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఫేం ఉన్నంత కాలం ఇండస్ట్రీని దున్నేసింది. పట్టిందల్లా బంగారమే అన్నట్లు అమ్మడి కెరీర్ సాగిపోయింది. ఒక్క బాలయ్య తప్ప చిరంజీవి తరం హీరోల నుంచి ఆ కింద తరం వరకూ అందరితోనూ పనిచేసింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమ లో తనకంటూ కొన్ని పేజీలున్నాయ ని రాసిపెట్టింది. అలాగని టాలీవుడ్ని పూర్తిగా విడిచిపెట్టలేదు. అప్పుడప్పుడు వచ్చిన అవకాశాల తో అభిమానుల్ని మెప్పించే ప్రయత్నం చేస్తుంది.అయితే అమ్మడి ముందున్న అతిపెద్ద టార్గెట్ ఇప్పుడు బాలీవుడ్ లో సక్సెస్ అవ్వడం. ఇంతకాలం టాలీవుడ్ లో బిజీ గా ఉండటంతో హిందీ సినిమాల పై ఏకాగ్రతగా పనిచేయలేకపోయింది. ఈ నేపథ్యంలో సెకెండ్ ఇన్నింగ్స్ ని బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోయేలా ప్లాన్ చేసుకుంటుంది. సొంత భాషలో సత్తా చాటకపోతే ఎలా అనే పెద్ద ప్లానింగ్ తోనే ముందుకు కదులుతుంది. ఇటీవలే విజయ్ వర్మతో ప్రేమాయణం కన్ఫమ్ చేసిన సంగతి తెలిసిందే.ఓ వెబ్ సిరీస్ లో అమ్మడు ఏకంగా ప్రియుడితో ఏ రేంజ్ లో చెలరేగిందో తెలిసిందే. బాలీవుడ్ కి కనెక్ట్ అవ్వడానికి ఆ ఛాన్స్ ని సద్వినియోగం చేసుకుంది. అక్కడ పోటీ ని తట్టుకుని నిలబడాలంటే ఇలాంటి సన్నివేశాలు పడితే తప్పు! పనవ్వదని భావించిన అమ్మడు ఇంటిమేట్ సన్నివేశాల్లో కాక పుట్టించింది. ప్రేమించిన చెలికాడి తోనే ఘాటైన సన్నివేశాల్లో నటించడం తో పెద్దగా నెగిటివిటీ కూడా రాలేదు.అలా తొలిసారి పెదవి తాంబులం సహా బెడ్ రూమ్ అనుభవాన్ని పంచుకుంది. తాజాగా మరో బాలీవుడ్ సినిమా కి సైన్ చేసింది. నిఖిల్ అద్వాణి తెరకెక్కిస్తోన్న ఓ సినిమా లో అమ్మడు ఓ కీలక పాత్రకి ఎంపికైంది. ఇందులో జాన్ అబ్రహం హీరో. అయితే ఈ సినిమా తమన్నా కి రావడం వెనుక నిఖిల్ కారుకుడని తెలుస్తోంది. ఎప్పటి నుంచో తమన్నాకి నిఖిల్ అద్వాణి తెలుసుట.ఇద్దరు చాలా కాలంగా స్నేహితులుగానూ మెలుగుతున్నారుట. నిఖిల్ తో పాటు స్టోరీ డిస్కషన్స్ లోనూ చాలాసార్లు పాల్గొందిట. ఈసారి ఆ స్నేహం అక్కడితో పరిమితం చేయకుండా తనకే ఓ పాత్ర రాసేలా తమన్నా ప్రేరేపించినట్లు తెలుస్తోంది. ఇంకా మిల్కీబ్యూటీ అక్కడుండి చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. తన పాత పరిచయాలు అన్నింటిని తూటాల్లా దించి అవకాశాలు అందుకోవడమే టార్గెట్ గా ప్లాన్ చేసుకున్నట్లు వినిపిస్తోంది.



# శ్రీలీల అప్పుడే వాటిని కూడా మొదలు పెట్టనుందట..!



టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ శ్రీలీల అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె స్టార్ హీరోలు మొదలుకు ని చిన్న హీరోల వరకు ఎంతో మందితో కలిసి నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల పూజా హెగ్డే స్థానం లో మహేష్ బాబు గుంటూరు టాకీస్ సినిమా ను సొంతం చేసుకుంది. ఇంతటి క్రేజ్ ను కలిగి ఉన్న ఈ అమ్మడు తీసుకుంటున్న నిర్ణయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.ఒక వైపు స్టార్ హీరోల కు జోడీ గా కమర్షియల్ హీరోయిన్ గా వరుస ఆఫర్లు వస్తున్న నేపథ్యం లో మరో వైపు బాలయ్య వంటి సీనియర్ హీరో కు కూతురు పాత్ర లో నటించేందుకు ఓకే చెప్పడం అందరికి షాక్ ఇచ్చింది. అంతే కాకుండా సెకండ్ హీరోయిన్ పాత్ర లకు.. చిన్న హీరో కు జోడీ గా నటించేందుకు గాను ఓకే చెప్పడం విడ్డూరంగా ఉందటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఈ సమయం లోనే శ్రీలీల లేడీ ఓరియెంటెడ్ సినిమా ను చేసేందుకు ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. సాధారణంగా హీరోయిన్స్ ఆఫర్లు లేని సమయం లో లేదంటే స్టార్ గా ఓ స్థాయికి చేరుకుని చాలా సంవత్సరాలు స్టార్ హీరోల తో సినిమాలు చేసిన తర్వాత లేడీ ఓరియంటెడ్ సినిమాల కు కమిట్ అవుతారు. కానీ అప్పుడే శ్రీ లీల లేడీ ఓరియంటెడ్ సినిమా ను మొదలు పెట్టింది.ప్రముఖ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం లో శ్రీలీల ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా ను చేసేందుకు కమిట్ అయ్యిందట. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుందని... సింగీతం వారు చెప్పిన స్టోరీ లైన్ తెగ నచ్చిన ఆమె హీరోయిన్ గా నటించేందుకు ఓకే చెప్పిందని సమాచారం అందుతోంది. ఒక వైపు స్టార్ హీరోల సినిమా ల్లో కమర్షియల్ హీరోయిన్ గా అందాల ఆరబోత చేస్తూ దూసుకు పోతున్న ఈమె ఈ సమయం లోనే లేడీ ఓరియంటెడ్ సినిమా ను చేయడం ను అభిమానులు మిశ్రమంగా స్పందిస్తున్నారు. హీరోయిన్ గా శ్రీలీల ముందు ముందు మరింతగా స్టార్ డమ్ సొంతం చేసుకోవడానికి సింగీతం శ్రీనివాసరావు సినిమా ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# ఎన్టీఆర్ ని వాడుకోని బామ్మర్ది



సినిమా ఇండస్ట్రీలో చిన్న లింక్ ఉంటే చాలు ఆ లింక్ ను పట్టుకుని ఇండస్ట్రీలో అడుగు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న వారు చాలా మంది ఉంటారు. హీరో నుంచి మొదలుకుని కో డైరెక్టర్ వరకు ఇండస్ట్రీ పరిచయాలు వాడుకునే వారు చాలా మంది ఉన్నారు. కానీ కొందరు మాత్రం స్టార్స్ యొక్క బ్యాక్ డ్రాప్ ఉన్నా కూడా వాడుకోవడానికి ఇష్టపడటం లేదు.ఇండస్ట్రీ బ్యాక్ గ్రౌండ్ ను వినియోగించుకోని వారిలో నార్నే నితిన్ ఒకరు. ఈయన జూనియర్ ఎన్టీఆర్ కి స్వయానా బామ్మర్ధి అనే విషయం తెల్సిందే. లక్ష్మీ ప్రణతి సోదరుడు అయిన నితిన్ గత ఏడాది తొలి చిత్రం 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' ని మొదలు పెట్టాడు. ఆ సినిమా ప్రారంభం సమయంలో కానీ.. ఆ తర్వాత కానీ ఎప్పుడూ ఎన్టీఆర్ స్పందించలేదు.నార్నే నితిన్ మొదటి సినిమా శ్రీశ్రీశ్రీ రాజావారు ఇంకా విడుదల అవ్వకుండానే గీతా ఆర్ట్స్ లో మరో సినిమా ఛాన్స్ దక్కించుకున్నాడు. ఎవరి సహకారం లేకుండానే నితిన్ గీతా ఆర్ట్స్ లో రూపొందబోతున్న సినిమా కోసం నిర్వహించిన ఆడిషన్స్ లో పాల్గొని అల్లు అరవింద్ ను మెప్పించాడని తెలుస్తోంది.ఎన్టీఆర్ ను వాడుకుంటే నార్నే నితిన్ ఇప్పటి వరకు రెండు మూడు సినిమాలు చేసేవాడు. కానీ ఇప్పటి వరకు ఎన్టీఆర్ ను నితిన్ వాడుకునే ఉద్దేశ్యం తో లేనట్లున్నాడు. అందుకే సొంతంగా సినిమా ఛాన్స్ లు దక్కించుకుంటూ... సొంతంగానే కథలు ఎంపిక చేసుకుంటున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.ఉన్న గొప్ప అవకాశం ను సద్వినియోగం చేసుకోకుండా నార్నే నితిన్ చాలా కష్టపడుతున్నాడు. ఇండస్ట్రీలో ఎంట్రీకి బ్యాక్ గ్రౌండ్ ను వినియోగించుకున్నా.. ఆ తర్వాత సొంతంగా కష్టపడి స్టార్ డమ్ తెచ్చుకుంటే మంచిది కదా అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నితిన్ ఇప్పటికైనా తన వద్ద ఉన్న సూపర్ పవర్ ను వినియోగించుకోవాలని కొందరు సూచిస్తున్నారు.

# ప్రేక్షకులు ఓటీటీల వైపే మొగ్గు చూపుతున్నరన్న స్టార్ డైరెక్టర్

కెరీర్ లో 'కిక్' లాంటి చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించారు బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సాజిద్ ఖాన్. భాయ్ ఈ సినిమా సీక్వెల్లో నటిస్తారని చాలా కాలంగా ప్రచారం ఉంది. ఎట్టకేల కు సల్మాన్ ఖాన్ తో ఇప్పుడు కిక్ 2 తెరకెక్కించేందుకు సాజిద్ సిద్ధమవుతున్నాడు. ఖాన్ అభిమానులు కిక్ గురించి చాలా కాలంగా ఆసక్తిగా వేచి చూస్తుండడంతో ఈ సినిమా ని ప్రారంభించేందుకు నదియావాలా సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇటీవల దుబాయ్ లో జరిగిన బవాల్ ఈవెంట్ లో సాజిద్ నడియాద్వాలా ఇదే విషయాన్ని ధృవీకరించారు. తాను కిక్ తో ఫిల్మ్ మేకర్ గా కెరీర్ ప్రారంభించానని కిక్ 2 తన ఫేవరెట్ పెట్ ప్రాజెక్ట్ అని చెప్పాడు.తాను కిక్ పై మాట్లాడిన క్షణం ఇండస్ట్రీ అయినా.. మీడియా అయినా అందరూ సినిమా గురించి హైప్ చేస్తారని అతడు చెప్పాడు. అయితే సాజిద్ నడియాద్వాలా ఒక ముఖ్యమైన విషయం చెప్పాడు. కిక్ 2 ని భారీ స్థాయి లో తీయాలనుకుంటున్నానని మంచి టైమ్ లో రిలీజ్ చేయాలనుకుంటున్నానని అన్నారు. “సబ్జెక్ట్ పేపర్ పై ఉంది. పూర్తిగా రాసా ను.. కానీ సమయం కావాలి. రియల్ కిక్ ఇచ్చే కంటెంట్ తో తిరిగి సినిమా తీస్తాను” అని అన్నారు.ఇదే సందర్భం లో సినీ ఇండస్ట్రీ కష్టాల గురించి సాజిద్ ప్రస్థావించారు. కరోనా ప్రభావం సినీరంగం పై ఎంతగానో పడిందని కూడా సాజిద్ నడియావాలా అన్నారు. మహమ్మారి ఆర్థిక వ్యవస్థ పై భారీ ప్రభావాన్ని చూపింది. ప్రజలు సినిమా హాళ్లలో కంటే ఇంటిలో సినిమాల ను చూడటానికి ఇష్టపడుతున్నారని కూడా అన్నారు. సినీనిర్మాతల పైనా కరోనా క్రైసిస్ వల్ల తీవ్ర ప్రభావం పడింది. ప్రతి ఒక్కరూ కోవిడ్ అనంతర అంధత్వంలో ఉన్నారని ఇంకా కోలుకుంటున్నారని సాజిద్ అన్నారు.ప్రేక్షకుల ను సినిమా హాళ్లకు రప్పించాలంటే గొప్ప సినిమా కావాల ని కూడా అన్నారు. ప్రజలు మళ్లీ హాళ్లకు వెళ్లడం ప్రారంభించారు గనుక త్వరలో సినిమా చేస్తానని సాజిద్ నడియాడ్ వాలా అన్నారు. కరోనా సమయం లో కిక్ 2 స్క్రిప్ట్ ను ఆయనే స్వయంగా రెడీ చేసారు. హీరో కం నిర్మాత సల్మాన్ ఖాన్ కి స్టోరీ ని వినిపించారు. ఖాన్ జీకి కిక్ 2 స్క్రిప్టు నచ్చింది. ఈ చిత్రం తో ప్రేక్షకుల ను మళ్లీ ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాడు. .. అని అన్నారు.ఓటీటీ లో కొన్ని సినిమాలు విడుదలయ్యాయి. చాలా పెద్ద సినిమాలు స్టూడియోల కు భారీ ధరల కు విక్రయించారు. కానీ గ్లోబల్ కంటెంట్ ను చాలా చూసిన ప్రేక్షకులు ఉత్తమమైన సినిమాల కోసం ఆకలి తో ఉన్నారని సాజిద్ అన్నారు. మనం గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని అందించాలి.

# 'బేబీ' పై రౌడీకి భలే నమ్మకం

ఆనంద్ దేవరకొండ.. వైష్ణవి.. విరాజ్ ముఖ్య పాత్రల్లో నటించిన 'బేబీ' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూనియర్ రౌడీ స్టార్ ఆనంద్ దేవరకొండ 'బేబీ' సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూడా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కనిపించడం లేదు ఏంటో అంటూ మీడియా లో అభిమానుల్లో చర్చ జరిగిన విషయం తెల్సిందే. ఎట్టకేల కు రౌడీ స్టార్ కనిపించాడు.నిన్న ఈ సినిమా ప్రీ మియర్ షో ను ప్రసాద్ మల్టీ ప్లెక్స్ లో వేయడం జరిగింది. చిత్ర యూనిట్ సభ్యుల తో పాటు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రీమియర్ షో కి హాజరు అయ్యాడు. షో పూర్తి అయిన తర్వాత సినిమా గురించి స్పందించేందుకు నిరాకరించాడు. ప్రస్తుతానికి సినిమా గురించి ఏమీ చెప్పను... కానీ నటీ నటులు నన్ను ఏడిపించారు అంటూ కామెంట్ చేశాడు. సినిమా గురించి మూడు నాలుగు రోజుల తర్వాత మాట్లాడుతా ను అన్నట్లుగా రౌడీ స్టార్ పేర్కొన్నాడు. సినిమా ఎలాగూ సూపర్ హిట్ అవ్వడం ఖాయం.. మూడు నాలుగు రోజుల తర్వాత భారీ ఎత్తున ఒక సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేస్తారు అప్పుడు మాట్లాడుతా ను అన్నట్లుగా విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఉన్నాయి అంటూ సోషల్ మీడియా లో కొందరు చర్చించుకుంటున్నారు. ఈసారి తమ్ముడు ఆనంద్ దేవరకొండ బేబీ సినిమాతో యూత్ తో పాటు అన్ని వర్గాల వారి ని కూడా ఆకట్టుకుంటాడు అనే నమ్మకంతో విజయ్ దేవరకొండ ఉన్నట్లుగా ఆయన మాటల ను చూస్తే అర్థం అవుతుంది. ఇప్పటికే ప్రీమియర్ షో టాక్ పాజిటివ్ గా ఉండటంతో రెగ్యులర్ ప్రేక్షకుల నుండి ఎలాంటి స్పందన వస్తుందా అనేది అందరి లో ఆసక్తి రేకెత్తిస్తోంది. బేబీ సినిమా లో ఒక విభిన్నమైన ప్రేమ కథ ను చూపించబోతున్నారు. యూత్ ఆడియన్స్ కచ్చితంగా ఈ ప్రేమ కథ కు కనెక్ట్ అవుతారు అంటూ దర్శక నిర్మాతలు చాలా నమ్మకంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చెప్పారు. ఇక ఆనంద్ దేవరకొండ ఈ సినిమా లో నటుడిగా మరింత మంచి పేరు దక్కించుకుంటాడనే నమ్మకం వ్యక్తం అవుతోంది. మరికొన్ని గంటల్లో సినిమా పూర్తి రివ్యూలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# కర్నూలునగర, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం పార్టీ తలపెట్టిన మహాపాదయాత్రలో భాగస్వాములు కండి - పి.నిర్మల




కర్నూలు, జులై 14విభారె న్యూస్ :కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని నరసింహారెడ్డి నగర్ లో కర్నూలు నగర, జిల్లా సమగ్ర అభివృద్ధి కై సిపిఎం పార్టీ కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్రలను సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల ప్రారంభించడం జరిగింది ఈ పాదయాత్ర కు నగర కమిటీ సభ్యులు ఎస్ .మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు నరసింహారెడ్డి నగర్, అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, చైతన్య నగర్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, శ్రీకృష్ణ కాలనీ, లేబర్ కాలనీ, టీచర్స్ కాలనీ, అజముద్దీన్ నగర్, భగత్ సింగ్ నగర్ మీదుగా ఈ పాదయాత్ర కొనసాగింది పలు కాలనీలలో పాదయాత్రకు హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల. న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు మాట్లాడుతూ కర్నూలు నగరంలో జనాభా రోజు రోజుకు పెరిగిపోతుందని జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందని అన్నారు నరసింహారెడ్డి నగర్ లో గత రెండు సంవత్సరాల కిందట కేసి కెనాల్ బందు పైన సీసీ రోడ్లు వేస్తామని ఇళ్లను మహిళల మరుగుదొడ్లను కూల్చివేసి నేటికీ పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు మరుగుదొడ్లు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు డ్రైనేజీ కాలువలలో సిల్ట్ పేరుకుపోయి చిన్న వర్షం వచ్చిందంటే చాలు నరసింహారెడ్డినగర్ రైల్వే బ్రిడ్జి దగ్గర అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ వరకు ఉండే మెయిన్ రోడ్డులో డ్రైనేజీ నీరు మొత్తం రోడ్లపై చేరుతుందని అన్నారు అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ మీదుగా బాలాజీ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు గత 15 సంవత్సరాలుగా ఈ కాలనీలలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని అన్నారు పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ వార్డులలో ఉన్న టీచర్స్ కాలనీ పార్క్ ను పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు స్వచ్ఛ కర్నూల్, గ్రీన్ సిటీ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు తప్ప స్వచ్ఛ కర్నూలుగా మార్చడం కోసం కృషి లేదని విమర్శించారు రాష్ట్రంలోనే అత్యధిక గా వెనకబడ్డ కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలని కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు నగర జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ జూన్ 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు చేస్తున్న మహా పాదయాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు సిపిఎం పార్టీ న్యూ సిటీ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కే. సుధాకరప్ప ఆర్ .నరసింహులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం రెండో సమర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎయిమ్స్ తరహాలో




అభివృద్ధి చేయాలని నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ నగర నాయకులు కే. అరుణ.జెయండి.ఉస్మాన్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్ .హుస్సేన్ భాష. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె .ప్రభాకర్ ఉపన్యసించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యం.రాజశేఖర్,పిఎస్. సుజాత. టి. బాల లక్ష్మి. శాంతమ్మ ,శంకరమ్మ, సావిత్రి, సి.శేషాద్రి,శ్రీనివాసులు, బి.గోపాల్,ప్రసాద్, గౌస్, అల్లావుద్దీన్, పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ధిష్టిబొమ్మను దగ్ధం చేసిన జన సేన నాయకులు



నంద్యాల మా ప్రతినిధి జూలై 14 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో శుక్రవారం నాడు శ్రీనివాస్ సెంటర్ వద్ద జనసేన నాయకులు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ నిజాయితీ పొరుడైన పవన్ కళ్యాణ్ కు అవినీతి పొరుడైన జగన్ మోహన్ రెడ్డి కి పొంతన లేదని విమర్శించారు. అక్రమ కేసులు బనయించాలని చూస్తే ఊరుకునేది లేదంటూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామంటూ హెచ్చరించారు . వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దగ్ధం చేసామని తెలిపారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జగన్ కు , వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జనసేన నాయకులు పిడతల సుధాకర్,సందీప్,సురేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే వేగవంతమైన ప్రభుత్వ సేవలు

ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,
ఛైర్ పర్సన్ మహాబున్నిసా





నంద్యాల మా ప్రతినిధి జూలై 14 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పొన్నాపురం 1-2 పొన్నాపురం ఒకటో సచివాలయం యందు . 23 వార్డు వాటర్ ట్యాంక్ నూనెపల్లె యందు. 17-18-20 ఎన్జీఓ కాలనీ రామాలయం యందు "జగనన్న సురక్ష" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఛైర్ పర్సన్ మహాబున్నిసా హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా 11 రకాల సర్టిఫికెట్స్ ను ప్రజలకు అందిస్తూ మరియు ఇతర సమస్యల కొరకు "జగనన్నకు చెబుదాం" అనే ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో విలువైన సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని గనుక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. ఛైర్ పర్సన్ మహాబున్నిసా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తారతమ్యం లేకుండా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందాలనే ముఖ్య ఉద్దేశంతో "జగనన్న సురక్ష" కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు,. కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తన సర్వే నిర్వహించి ధ్రువపత్రాలు మంజూరు విషయంలో శ్రమించిన అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు, వాలంటీర్లకు ప్రత్యేకించి ధన్యవాదములు తెలిపారు. అనంతరం వార్డు ప్రజలకు మంజూరు అయిన సర్టిఫికెట్స్ లో ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఛైర్ పర్సన్ మహాబున్నిసా. కమిషనర్ రవి చంద్రా రెడ్డి. మరియు కౌన్సిలర్ల , చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. తహసీల్దార్ శ్రీనివాసులు . అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. . హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. డీఈలు జయ భారత్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. మదు కుమార్. సచివాలయ సిబ్బంది . వైస్సార్సీపీ నాయకులు, గ్రుహ సారథులు. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ బడి సొమ్ము పడలేదు



నంద్యాల మా ప్రతినిధి జూలై 14 విభారె న్యూస్ :- సీఎం జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి చాలా రోజులు అవుతున్నా అమ్మ బడి డబ్బులు కొంత మంది ఖాతాల్లో పడలేదని ఎస్ ఎఫ్ ఐ నాయకులు బత్తిని ప్రతాప్ అన్నారు. శుక్రవారం పాణ్యం ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి తగు సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు.

## యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలి

ఏఐవైఎఫ్ డి హెచ్ పి ఎస్



కర్నూలు, జులై 14విభారె న్యూస్ :యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య బిసన్న నగర నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మహేష్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నిరుద్యోగ యువతకు ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకపోవడమే కాకుండా గత ప్రభుత్వాలు ఇస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా బ్యాంకులు లింక్డ్ రుణాలు , ఎన్ ఎస్ ఎఫ్ డి సి రుణాలు ఇవ్వకుండా యువతకు తీవ్ర అన్యాయం చేస్తుందని వారు విమర్శించారు యువతకు నోటిఫికేషన్లు లేక గత నాలుగు సంవత్సరాల నుండి స్వయం ఉపాధి రుణాలు లేక ఉన్నత చదువులు చదివినటువంటి యువత ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని ఇతర రాష్ట్రాలకు వలస వెళున్నారని ఇవేవీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు గత నాలుగు సంవత్సరాల నుండి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమైనది రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా 56 కులాలకు కుల కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ లను డైరెక్టర్లను నియమించి రాజకీయ నిరుద్యోగులను సంతృప్తి పరచడం తప్ప రాష్ట్రంలో నిజమైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించగలములో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు విమర్శించారు ప్రపంచ చరిత్రలో కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లుగా ఎన్నికయి ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ఒక యువకుడికి కూడా రుణాలు మంజూరు చేయకుండా పదవీకాలం పూర్తి చేసుకున్న వారు ఎవరన్నా ఉన్నారంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 56 కులాల చైర్మన్లా ఉంటారని వారు విమర్శించారు, కులాల కార్పోరేషన్ చైర్మన్లు పదవులు అనుభవించడం కాదని కనీసం మీ కులాల గురించి ఆ కులాలలోని యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు డిమాండ్ చేశారు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి ఆర్థిక ఎదుగుదలకు పాటుపడాలని లేనిపక్షంలో 2024 లో జరిగే ఎన్నికల్లో యువకులు తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు.

## పోలీసుల సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్ డే

... నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె . రఘువీర్ రెడ్డి

నంద్యాల మా ప్రతినిధి జూలై 14 విభారె న్యూస్ :-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ జి .వెంకట రాముడు ,ఎస్పీ సీసీ నాగరాజు పాల్గొన్నారు.




## సమస్యలు విలయతాండవం చేస్తున్న పట్టించుకోని వార్డెన్ ప్రమీల ను సస్పెండ్ చేయాలి.

బాధ్యతలు మరిచి,అవినీతికి పాల్పడుతున్న ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి పై చర్యలు తీసుకోవాలి .ప్రమీల,మద్దిలేటి లపై చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరుస ఆందోళనలు చేపడతాం.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్



ఓర్వకల్, జులై 14విభారె న్యూస్ :కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల కేంద్రంలో బాలికలు,బాలుర వసతి గృహాలకు వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న ప్రమీల ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నారని అన్నారు.వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా, వ్యక్తిగత కార్యకలాపాలు నిర్వహించుకుంటూ, విద్యార్థులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.వార్డెన్ ప్రమీల విధులు మరిచి,వ్యక్తిగత కార్యక్రమంలో మునిగి తేలితే,ఆమె బాధ్యతలు భర్త అనధికారికంగా నిర్వహిస్తున్నారని అన్నారు.వార్డెన్ వసతి గృహంలో అంతర్గత వ్యక్తులను నియమించుకోని, విద్యార్థులను భయపెట్టడమే కాక,విచక్షణారహితంగా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంట మనుషులు కూడా ఒకరు విధులు నిర్వహించాల్సి ఉంటే,ఇంకొకరు ఉన్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ గా సమస్యలపై ప్రశ్నిస్తే, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి స్పందిస్తూ మీకు ఎలాంటి అధికారాలు లేవని, ప్రశ్నిస్తే మీపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి వార్డెన్ ల నుంచి లంచాలు తీసుకొని,ఒకే వార్డెన్ కు రెండు మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్ గా బాధ్యతలు ఇస్తున్నాడని అన్నారు. ప్రమీల మద్దిలేటి సక్రమంగా విధులు నిర్వహించకుండా ఇతర కార్యకలాపాలకు పాల్పడుతూ అవినీతి,అక్రమాలకు తెరలేపుతున్నారని అన్నారు. కావున తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీరిని సస్పెండ్ చేసి, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరుస ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు,నవదీప్,వినయ్,వలి,గోవర్ధన్,జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన ఆలయ జీర్ణోద్ధరణ మరియు శాశ్వత అన్నదానం కొరకు బళ్ళారి వాస్తవ్యులు జగదీష్ కుమార్ శెట్టి మరియు కుటుంబ సభ్యులు వారు హరి పేరుపై రూ.50,000/- ను ఆన్లైన్ రూపం విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్ మరియు శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు లోకరాజ్ స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**